- వారోత్సవాల పేరుతో తొలిరోజు మొండిచేయి
- మూడు జిల్లాల్లో వెయ్యిమందికే పంపిణీ
- పెంపుపై ఆర్భాటాలు.. వంచన వారోత్సవాలు
- మూడువేల పింఛను ముచ్చటగా మూడు నెలలే
- నాలుక మడతేసి.. నాలుగేళ్లు వాయిదా వేసిన సీఎం
- ఐదేళ్లుగా వాయిదాలతో నయవంచన చేసిన సర్కార్



ఆలస్యం అయితే.. అంతే

- వందేభారత్‌కు రీ షెడ్యూలు తిప్పలు
- ప్రాథమిక నిర్వహణకు 6 గంటల సమయమే కారణం

గుంటూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): దేశంలోనే ప్రీమియం రైళ్లలో ఒకటిగా రైల్వే శాఖ చూపుతోన్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఏదైనా కారణంతో ఒకసారి రీషెడ్యూల్ చేశారంటే ఇక ఆ వారం అంతా అదే పరిస్థితి. ఈ రైలు సర్వీసు ఉండని మంగళవారం వరకు నిత్యం రీ షెడ్యూల్ చేసుకొంటూ పోవాల్సిందే. దీని వలన ప్రయాణీకులకు తీవ్ర అసౌకర్యం కలుగుతున్నది. దక్షిణ మధ్య రైల్వేకి ఎలాంటి స్పేర్ వందేభారత్ రేక్ (అదనపు రైలు) లేకపోవడం కూడా మైనస్‌గా మారింది. ఇదే పరిస్థితి కొనసాగితే ముందు ముందు వందేభారత్ రైలు ప్రయాణీకుల ఆదరణ కోల్పోయే ప్రమాదం లేకపోలేదు. కనీసం ఒక స్పేర్ రేక్ అయినా జోన్‌కి కేటాయిస్తే ఇలాంటి సమస్య వచ్చినప్పుడు దానిని పట్టాలెక్కించి అధిగమించొచ్చు.

మూడు రోజుల క్రితం వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఛైర్‌కార్ బోగీ స్ప్రింగ్ విరిగింది. దాని స్థానంలో కొత్తది అమర్చేసరికి బాగా ఆలస్యం కావడంతో శనివారం ఆరు గంటల ఆలస్యంగా రీషెడ్యూల్ చేశారు. సికింద్రాబాద్ - తిరుపతి - సికింద్రాబాద్ వందేభారత్ రైలుకు నిత్యం రాత్రి 11.30 గంటలకు సికింద్రాబాద్ చేరుకొన్న తర్వాత 6 గంటల పాటు ప్రాథమిక నిర్వహణ చేస్తారు. అనంతరం మరుసటి రోజు ఉదయం 6.15కి సికింద్రాబాద్ - తిరుపతి వందేభారత్‌గా నడుపుతారు. ఏ కారణం చేతనైనా ఈ రైలు సికింద్రాబాద్‌కి వెళ్లడం ఆలస్యమైతే మరుసటి రోజు రైలుపై ఆ ప్రభావం అలానే కొనసాగుతుంది. ఆదివారం కూడా ఈరైలుని నాలుగు గంటల పాటు రీషెడ్యూల్ చేశారు. ఉదయం 10.15కి బయలుదేరి సాయంత్రం 6.15కి తిరుపతి చేరుకొన్నది. అక్కడ షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 3.15కి బయలుదేరాల్సిన తిరుపతి - సికింద్రాబాద్ వందేభారత్‌ని 3.50 గంటల పాటు రీషెడ్యూల్ చేశారు. దీని వలన ఈ రైలు సికింద్రాబాద్‌కి ఆదివారం అర్ధరాత్రి దాటాక 3.30 గంటల సమయంలో చేరుకొనే అవకాశం ఉన్నది. సోమవారం కూడా 2 గంటల పాటు రీ షెడ్యూల్ చేసి నడిపారు. గాడి తప్పిన సమయపాలన తిరిగి పట్టాలెక్కాలంటే మంగళవారం కోసం ఎదురు చూడాల్సిందే. ఇందుకు కారణం ఆ రోజు సర్వీసు ఉండదు కాబట్టి. అప్పటివరకు ప్రయాణీకులు ఇబ్బంది పడాల్సిందే. గతంలో ఒకసారి ఇలాంటి సమస్యే తలెత్తింది. అయితే అప్పుడు సోమవారం రోజున సమస్య రావడంతో మంగళవారం సర్వీసులేక పోవడం వలన అంతగా దాని తీవ్రత కనిపించలేదు. ఇప్పుడు శనివారం సమస్య తలెత్తడం వలన సమస్య తీవ్రత స్పష్టంగా కనిపిస్తున్నది. అదే బుధవారం సమస్య వచ్చి ఉంటే ఆ వారం అంతా ప్రయాణీకులు ఇబ్బంది పడేవారు. దీనికి ప్రత్యామ్నాయంగా స్పేర్ రేక్‌ని తెప్పించుకోలేకపోతే భవిష్యత్తులో వందేభారత్ అంటే ప్రయాణీకులు ఆసక్తి చూపరు. అంతే కాకుండా రీషెడ్యూలింగ్ వలన ఇతర రెగ్యులర్ రైళ్ల సమయపాలన కూడా దెబ్బతింటోన్నది.

పెంచిన పింఛను.. ఏదీ?



పింఛను పెంపుదల వరమా? శాపమా? అన్నట్లు గా తయారయింది పరిస్థితి. 2019 ఎన్నికల ప్రచారంలో హోరెత్తిన 3వేల పింఛను కోసం నాలుగేళ్ల 8 నెలలుగా ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు మాత్రం తొలిరోజు మొండి చేయే మిగిలింది. హామీపై నాలుక మడతేసిన జగన్‌రెడ్డి ప్రభుత్వం దశలవారీ పెంపుపేరిట వాయిదాల మంత్రం పఠించడంతో పండుటా కులు, వితంతువులు, ఒంటరి మహి ళలు, దివ్యాంగులకు నాలుగున్నరేళ్ల నిరీక్షణ తప్పలేదు. పోనీలే జనవరి నుంచి పెంచిన పింఛను అందుతుంది కదా అనుకున్నవారికి తొలిరోజు ఆ కల కలగానే మిగిలింది. ఆర్భాటపు ప్రచారం కోసం ప్రభుత్వం చేపట్టిన వారోత్సవాలు వారిని మరోమారు వంచించాయి. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో వెయ్యి మందికి కూడా పింఛను అందలేదు.


గుంటూరు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): 'తాను అధికారంలోకి వస్తే పింఛను 3వేలు చేస్తానని, క్రమంగా పెంచుకుంటూ పోతానని 2019 ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హోరెత్తించారు. దీంతో పింఛనుదారులు, వారి కుటుంబ సభ్యులు గంపగుత్తగా ముఖ్యమంత్రికి ఓట్లేశారు. దీంతో జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. అయిన వెంటనే పింఛను ఫైలుపై సంతకం చేసిన ఆయన తొలి దశగా 2వేల పింఛన్‌ను రూ. 250 పెంచి మొత్తం 2,250 ఇస్తానని కుండబద్దలు కొట్టారు. దీంతో లబ్ధిదారులు అవాక్కయ్యారు. అది కూడా వెంటనే ఇవ్వకుండా తన తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పుట్టినరోజు నుంచి అని చెప్పి 2019 జూలై 8న రూ. 250 పెంచి రూ. 2,250 చేశారు. ఆ తరువాత రెండున్నరేళ్లకుగానీ మరో రూ. 250 పెరగలేదు. 2022 జనవరి 1న మరో 250 రూపాయలు పెంచారు. హామీని గనుక యథాతథంగా అమలు చేసి ఉంటే 2020 జూలై నాటికి పింఛను రూ. 2,500కు, 2021 జూలై నాటికి రూ. 2,750కి, 2022 జూలై నాటికి రూ. 3 వేలకు పెరిగి ఉండేది. కానీ ప్రభుత్వం 2022 జనవరిలో రూ. 250, 2023 జనవరిలో రూ. 250 చొప్పున పెంచి చివరిగా 2024 జనవరిన మరో 250 పెంచి 3వేలు చేశారు. అలాకాకుండా హామీని యథాతథంగా అమలు చేసి ఉంటే 2022 జూలై నాటికే పింఛను మొత్తం రూ. 3వేలకు చేరేది. ఇప్పటికి ఏడాదిన్నర కాలంగా లబ్ధిదారులు 3వేల పింఛన్‌ను తీసుకుంటూ ఉండేవారు. కానీ ప్రభుత్వం చివరి మూడు నెలలు రూ. 3వేలు పింఛను ఇచ్చి తాము ఇచ్చిన హామీని నెరవేర్చినట్లు నానా హడావుడి చేస్తోంది. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం 2019 నుంచి 3వేలు పింఛను ఇవ్వని కారణంగా ఒక్కో లబ్ధిదారుడు 56 నెలల్లో లక్ష రూపాయల మేర నష్టపోవాల్సి వచ్చింది. ఈ విషయాన్ని కప్పిపెట్టేందుకు ప్రభుత్వం పింఛను పెంపు వారోత్సవాల పేరుతో కొత్త నాటకానికి తెరతీసింది. కానీ లబ్ధిదారులు తామెంత నష్టపోయారో స్పష్టంగా గ్రహించారు. ఇవి పెంచిన వారోత్సవాలు కాదని.. వంచన వారోత్సవాలని పెదవి విరుస్తున్నారు.

● వారోత్సవాలతో అసలుకే మోసం

ఒకటో తేదీ తెల్లవారకముందే పింఛన్లు ఇస్తున్నాం, తొలిరోజే 90 శాతం మందికి పింఛను ఇస్తున్నాం అని చెబుతున్న ప్రభుత్వం పెంచిన రూ.3వేల పింఛన్‌ను మాత్రం లబ్ధిదారులకు ఇవ్వలేదు. పింఛను వారోత్సవాల పేరుతో తలపెట్టిన కార్యక్రమం కారణంగా గుంటూరు, పల్నాడు, బాపట్ల మూడు జిల్లాల్లో వున్న 7లక్షల 86వేల మందికిగానూ తొలిరోజు వెయ్యి మందికి కూడా పింఛను దక్కలేదు. పింఛను వారోత్సవాల పేరుతో స్థానిక ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, ఛైర్మన్లు, సర్పంచులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైసీపీ ముఖ్య నేతల నేతృత్వంలో వారోత్సవాలు జరిపి, వారి చేతుల మీదుగా పింఛన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం ఫలితంగా తొలిరోజు జిల్లాలో ఎవరికీ పింఛన్లు అందలేదు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, వలంటీర్ల చేతిలో డబ్బులు వున్నా అవి లబ్ధిదారులకు మాత్రం చేరలేదు. ఈ వారోత్సవాలు ఎప్పుడు ముగుస్తాయో, ఎప్పుడు తమకు పింఛను వస్తుందో తెలియక లబ్ధిదారులు లబోదిబో మంటున్నారు. జనవరి ఒకటో తేదీ సాయంత్రానికి గుంటూరు జిల్లాలో 2 లక్షల 63 వేల మందికిగానూ 798 మందికి, బాపట్ల జిల్లాలో 2 లక్షల 38 వేల మందికిగానూ 276 మందికి, పల్నాడు జిల్లాలో 2లక్షల 85వేల మందికిగానూ 75 మందికి మాత్రమే పింఛన్లు అందాయి.

22 వరకు.. గడువు పెంపు

- ఓటరు జాబితా సవరణ క్లెయిమ్‌ల పరిష్కార తేదీ పొడిగింపు
- ఈ నెల 12వరకు అవకాశం ఇచ్చిన ఈసీఐ
- టెక్నికల్ సమస్యతో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై కసరత్తు
- ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా దాదాపు 2,000కు పైనే



బాపట్ల, జనవరి1(ఆంధ్రజ్యోతి): ఓటరు జాబితా సవరణలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి గడువు తొలుత డిసెంబరు 26 వరకు ఈసీ నిర్ణయించింది. జనవరి 5న తుది ప్రచురణగా మొదట ఇచ్చిన మార్గదర్శకాలలో పేర్కొంది. కానీ తాజాగా ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం వివిధ క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి గడువును ఈ నెల12 గా నిర్ణయించడంతో పాటు జనవరి 22న తుది జాబితా విడుదల చేస్తామంటూ మార్గదర్శకాలను సవరించింది. దీంతో టెక్నికల్ అంశాలతో పరిష్కరించడానికి వీలుపడని దరఖాస్తులపై యంత్రాంగం దృష్టి సారించింది. ఈసీ సమయం ఇవ్వడంతో వాటిని కూడా పరిష్కరించి వందశాతం పూర్తి చేయాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా టెక్నికల్ అంశాలతో అపరిష్కృతంగా ఉన్న దరఖాస్తులు దాదాపు 2,000 వరకు ఉన్నట్లు తెలుస్తోంది. ఒక్క బాపట్ల జిల్లాలోనే 500కు పైవరకు ఉండగా వాటన్నింటిని పరిష్కరించే దిశగా యంత్రాంగం అడుగులేస్తోంది. పీటముడి పడిన దరఖాస్తుల్లో ఎక్కువ శాతం సిమిలర్ ఎంట్రీ ఓట్లే ఉన్నట్లు తెలుస్తోంది. వాటన్నింటిని ఒక కొలిక్కి తెచ్చి ఈ నెల 12 తర్వాత తుది జాబితా ప్రచురణ ప్రక్రియపై దృష్టి పెడతామని అధికారులు చెబుతున్నారు.

ఓటర్లలో అపోహలు...

ఈసీ పొడిగించిన గడువు పట్ల ఓటర్లలో అనేక అనుమానాలు ఉన్నాయి. దీంతో చాలా చోట్ల గందరగోళం తలెత్తుతోంది. ప్రస్తుతం ఈసీ పొడిగించిన గడువు డిసెంబరు 9 వరకు వచ్చి ఉన్న అభ్యంతరాల పరిష్కారానికే తప్ప కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి కాదు. ఇదే సమయంలో ఫాం6 ద్వారా కొత్త ఓట్ల నమోదు కూడా ఇప్పుడు సాధ్యపడదు. తుది ప్రచురణ వచ్చాక అప్పుడు యథావిధిగా ఫాం6లు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇప్పుడు పొడిగించిన సమయం కేవలం డిసెంబరు 9 వరకు వచ్చిన క్లెయిమ్‌ల పరిష్కారానికి మాత్రమే.

ఈసీఐ ప్రతినిధుల సమావేశం తర్వాత..

వాస్తవానికి ఈసీఐ ప్రతినిధులు రెండు రోజుల పాటు ఓటర్ల జాబితా సవరణ, ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, ఎస్పీలతో సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆ సమావేశాల్లోనే మరింత పకడ్బందీగా సవరణ ప్రక్రియ చేపట్టాలంటే తుది ప్రచురణ గడువు కొంచెం పొడిగిస్తే మంచిదనే సూచనలను కొంతమంది అధికారులు చేసినట్లు తెలుస్తోంది. దానిలో భాగంగానే ఈ పొడిగింపు ఆదేశాలు వచ్చినట్లు సమాచారం. దీనితో ఆయా రాష్ట్రాల సీఈవోలు సైతం కొంచెం సమయం ఇవ్వాలని ఈసీని కోరిన ఫలితమే తుది ప్రచురణ తేదీ జనవరి 22కు మారినట్లు తెలుస్తోంది

సిమిలర్ ఎంట్రీలతోనే తకరారు..

ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా దాదాపు 30,000కు పైనే సిమిలర్ ఎంట్రీలు నమోదయ్యాయి. వీటిలో పీఎస్ఈ(ఫొటో సిమి లర్ ఎంట్రీ)లదే అధిక భాగంగా ఉంది. క్లెయిమ్‌ల పరిష్కారంలో వీటి కోసమే ఎక్కువ సమయాన్ని యంత్రాంగం వెచ్చించవలసి వచ్చింది. పైగా వీటిని నియోజకవర్గాల పరిధిలోని ఈఆర్‌వో లాగిన్‌లలోకి నేరుగా ఈసీనే పంపించింది. సిమిలర్ ఫొటోలలో కొన్ని పక్క రాష్ట్రం పరిధిలో కూడా ఉండడంతో చాలా ఓట్లకు సంబంధించి టెక్నికల్ సమస్యలు ఉత్పన్నం అయ్యాయి. చాలావరకు పరిష్కరించిన ఇంకా వందల్లో పెండింగ్‌లో ఉన్నాయి. వీటిపై కూడా యంత్రాం గం సీరియస్‌గా దృష్టి పెట్టి జనవరి 12లోగా వందశాతం పరిష్కారమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు.

ప్రక్రియలో పాల్గొన్న సిబ్బందికి ఉపశమనం...

సవరణ ప్రక్రియకు గడువు ఈ నెల 12 వరకు ఈసీ పొడిగించినా ప్రక్రియలో పాల్గొన్న రెవెన్యూ సిబ్బంది చాలా వరకు ఉపశమనం పొందారు. కేవలం నమోదయిన క్లెయిమ్‌ల మీద దృష్టి పెట్టడం తప్ప కొత్త దరఖాస్తులకు అవకాశం లేకపోవడం వల్ల ఒత్తిడి నుంచి ఊరట దక్కిందనే అభిప్రాయాన్ని రెవెన్యూ ఉద్యోగులు వ్యక్తం చేస్తున్నారు. టెక్నికల్ అంశాలతో ముడిపడిన ఓట్లు చాలా తక్కువగా ఉన్నందువల్ల వాటిని గడువులోగా పరిష్కరిస్తామంటున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసిన బీఎల్‌వోలు కూడా పెద్ద రిలీఫ్ పొందినట్లు ఫీల్ అవుతున్నారు.

తుది ప్రచురణపై రాజకీయ పార్టీల డేగ కన్ను...

ఎన్నికల ఏడాది కావడంతో ఈసీ ఈనెల 22న విడుదల చేసే తుది ప్రచురణపై రాజకీయ పార్టీలు డేగకన్ను వేసి పరీక్షించనున్నాయి. జిల్లాలోని పర్చూరు నియోజకవర్గంతో పాటు ఉమ్మ డి గుంటూరులో పలు చోట్ల ఓట్ల అక్రమాలు భారీగా వెలుగు చూడడంతో తుది జాబితాలో పాలకపార్టీ ఏ మైనా అవకతవకలకు పాల్పడే అవ కాశాన్ని కొట్టి పారేయలేమని టీడీపీ ఆరోపిస్తోంది. అందు కోసమే తుది జాబాతాను జల్లెడ పట్టి అర్హుల ఓట్లు తీసివేయడం జరిగితే తిరిగి చేర్చేవరకు పోరాటం చేస్తామని టీడీపీ నేతలు హెచ్చరిస్తున్నారు.




కలెక్టరేట్, జిల్లా పోలీసు కార్యాలయంలో కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవి శంకర్‌రెడ్డి, డీఆర్‌వో వినాయకం, ఇతర అధికారులు

నూతన సంవత్సర కోలాహలం

- జిల్లా అంతటా సందడే సందడి
- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
- అధికారులు, నేతల కార్యాలయాల్లో కేక్ కటింగ్‌లు

నరసరావుపేట, జనవరి 1 : కొత్త సంవత్సరానికి జిల్లా వాసులు ఘనంగా స్వాగతం పలికారు. న్యూ ఇయర్ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచి ప్రారంభమైన వేడుకలు సోమవారం సాయంత్రం వరకు కొనసాగాయి. అధికారులు, రాజకీయ పార్టీల నేతలకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించా రు. ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ నేతల కార్యాలయల్లో, గృహాల్లో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. కేక్ కటింగ్‌లు, ఒకరికొకరు న్యూఇయర్ శుభాకాంక్షలు చెప్పుకుంటూ చిన్నా పెద్దా సందడి చేశారు. నూతన సంవత్సరాన్ని ప్రజలు ఘనంగా ఆహ్వానించారు. పెద్ద ఎత్తున వేడుకలు జరుపుకున్నారు.

నూతన సంవత్సన వేడుకలు సోమవారం జిల్లా అంతటా కోలాహలంగా జరిగాయి. వివిధ పార్టీల నాయకుల గృహాలు, వారి కార్యాలయాల్లో నూతన సంవత్సర సందడి నెలకొంది. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తూ ఆర్ధరాత్రి 12 గంటల నుంచి పల్లె పట్టణం అన్న లేడా లేకుండా వేడుకలు అట్టహాసంగా జరిగాయి. అలయాల్లో జరిగిన ప్రత్యేక పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. చర్చిలను విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. మహిళలు రంగవల్లులతో లోగిళ్లను ప్రత్యేకంగా అలంకరించారు. విద్యా సంస్థల్లో వేడుకలు అంబరాన్ని అంటాయి. ఆట పాట, నృత్యాలతో విద్యార్థులు అదరగొట్టారు. యువకులు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ద్విచక్ర వాహనాలతో సందడి చేశారు. పెద్ద ఎత్తున బాణ సంచా కాల్చారు. ప్రజా ప్రతినిధులు, ప్రతి పక్ష నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చేప్పేందుకు పార్టీ శ్రేణులు బారులు తీరాయి. అభిమానులతో కలసి నేతలు భారీ కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నేతలను వారి అభిమానులు ఘనంగా సత్కరించారు. జిల్లా కార్యాలయాల్లో కొత్త సంవత్సర కోలాహలం నెలకొంది. కార్యాలయాల్లో అధికారులను ఉద్యోగులు కలసి బొకేలు, స్వీట్లు అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలలో వేడుకలు

పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ శివశంకర్ లోతేటి కేక్‌ను కట్ చేశారు. జిల్లా ప్రజలకు అయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్, డీఆర్‌వో వినాయకం, వివిధ ప్రభుత్వ శాఖల విభాగాధిపతులు వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లా అభివృద్ధి కోసం అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లాను అభివృద్ధిలో ముందుకు తీసుకువెళదామన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏఎస్పీ, డీఎస్పీలు పాల్గొన్నారు.

ఎర్రకుంటపై అధికార నేతల కన్ను

- నాలుగెకరాల భూమి కబ్జా
- పట్టించుకోని అధికారులు

కారంపూడి, జనవరి 1: కారంపూడి పట్టణంలోని వినుకొండ రోడ్డులోని ఎర్రకుంట, దశాబ్ధాల తరబడి పశువుల, జీవాల దాహార్తిని తీరుస్తోంది. దీనిపై అధికార పార్టీ నేతల కన్ను పడింది. సర్వే నంబరు 772/3లో గల 4.91 విస్తీర్ణంలో ఉన్న ఈ కుంట భూమిని కాజేసేందుకు పూనుకున్నారు. పశువుల దాహార్తికి ఆధారమైన కుంట అని కూడా ఆలోచించకుండా మట్టిపోసి చదును చేసేశారు. ఈ ప్రాంతంలో భూముల ధరలు అధికంగా ఉండడమే ఈ దుశ్చర్యకు కారణంగా తెలుస్తోంది. ఇంత జరుగుతున్నా ఎటువంటి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదనే ప్రశ్నలు ప్రజల్లో వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు తమ విధులను మరిచి అధికార పార్టీ నేతలకు సహాయ సహకారాలు అందిస్తున్నారనే ఆరోపణలూ ఉన్నాయి.



ఎర్రకుంటను పూడ్చేసి చదును చేసే దృశ్యం



ఎర్రకుంట (పాత చిత్రం)

రాళ్లు రువ్విన కేసులో నిందితుల విడుదల
● ఆదివారం రాత్రి ఘటనలో 27 మంది అరెస్టు
● సోమవారం రాత్రి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచిన పోలీసులు ● సొంత పూచీకత్తు మీద విడుదలకు ఆదేశం
రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన సీఎం జగన్ 7లో..
● 1476వ రోజుకు చేరిన రైతుల ఆందోళనలు

దిక్సూచి DIKSUCHI

కరెంట్ అఫైర్స్ / జనరల్ ఎస్సే



కాప్ 28 క్లయిమేట్ సమ్మిట్

యునైటెడ్ నేషన్స్ క్లయిమేట్ ఛేంజ్ కాన్ఫరెన్స్/ కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ 28(కాప్ 28) దుబాయ్‌లోని ఎక్స్‌పో సిటీలో ఈ ఏడాది నవంబరు 30 నుంచి డిసెంబరు 12 వరకూ జరిగింది. 197 సభ్యదేశాలకు తోడు యురోపియన్ యూనియన్ కూటమి ప్రతినిధులు ఈ సమావేశంలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో కాప్ అంటే ఏమిటి? కాప్ 28 ప్రత్యేకతలు, వైఫల్యాల గురించి తెలుసుకుందాం.

1992లో రియో ఎర్త్ సమ్మిట్(ధరిత్రీ సమావేశం)లో మానవ కార్యకలాపాల వల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టాన్ని తగ్గించేందుకు, హరిత గృహ వాయు ఉద్గారాలను నియంత్రించే ఉద్దేశంతో 154 దేశాలు ఒక బహుళపక్ష ఒప్పందంపై సంతకాలు చేశాయి. దీనినే యునైటెడ్ నేషన్స్ ఫ్రేమ్ వర్క్ కన్వెన్షన్ ఆన్ క్లయిమేట్ చేంజ్(యూఎన్ఎఫ్‌సీసీసీ) అంటారు.

ఈ ఒప్పందం ప్రకారం 1995 నుంచి ఏటా ఆయా దేశాలు సమీక్షా సమావేశాలు జరుపుతున్నాయి. వీటినే కాప్(కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్) సమావేశాలు అంటారు. ఆ తరవాతి కాలంలో 2015లో జరిపిన కాప్-21 సమావేశంలో చేసుకున్న ప్యారిస్ ఒప్పందం ప్రకారం ఈ శతాబ్దం చివరి నాటికి, పారిశ్రామిక విప్లవ ముందుకాలం నాటి కంటే ప్రపంచ ఉష్ణోగ్రతలు 1.5 డిగ్రీల సెల్సియస్ మించకుండా ఉండేందుకు తీసుకుంటున్న, తీసుకోవాల్సిన చర్యలను ఈ సమావేశాల్లో సమీక్షించాలి.

సమావేశ విజయం, వైఫల్యాలు: ఈ కాప్-28 సమావేశంలో గతంలో లేని కొన్ని చొరవలు, కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వాటిని ఈ సమావేశ విజయాలుగా పేర్కొనవచ్చు. అవి:

1. శిలాజ ఇంధనాల నుంచి పునరుత్పాదక ఇంధనాల దిశగా పరివర్తన: శిలాజ ఇంధనాల వినియోగం గ్లోబల్ వార్మింగ్‌కు ప్రధాన కారణం. అయితే ప్రపంచ ఉష్ణోగ్రతల తగ్గింపు దిశగా పనిచేస్తున్న కాప్ సమావేశాలు ఇంతవరకూ శిలాజ ఇంధనాల గురించి ఎటువంటి చర్చనూ ప్రారంభించలేదు. ఈ సమావేశంలో తొలిసారిగా ఆ ప్రస్తావన వచ్చింది. శిలాజ ఇంధనాల నుంచి క్రమంగా వైదొలగుతూ 2050 నాటికి నికర సున్నా స్థాయి శిలాజ ఇంధన వినియోగం సాధించాలని నిర్ణయం తీసుకున్నాయి.

2. పునరుత్పాదక శక్తి వనరుల స్థాపక సామర్థ్యం మూడింతలు పెంచడం: ఈ సమావేశంలో చేసుకున్న పునరుత్పాదక, శక్తి సామర్థ్య ప్రతిజ్ఞ ప్రకారం 2030 నాటికి పునరుత్పాదక శక్తి వనరులను ప్రపంచవ్యాప్త స్థాపితశక్తి సామర్థ్యాన్ని పెంచేందుకు సభ్యదేశాలు కృషిచేయాలి. అంటే 2030 నాటికి పునరుత్పాదక శక్తివనరుల స్థాపితశక్తి సామర్థ్యం కనీసం 11000 జీడబ్ల్యూ పెంచాల్సి ఉంటుంది. వార్షిక ప్రపంచ సగటు శక్తి సామర్థ్యం రేటు 2 నుంచి 4 శాతం వరకు ప్రతి సంవత్సరం 2030 వరకూ పెంచుకుంటూ పోవాలి. ఈ చర్యల ద్వారా ప్రస్తుతకాలం నుంచి 2030 మధ్య ఉత్పత్తి అయ్యే ఏడు బిలియన్ టన్నుల కార్బన్‌డైయాక్సైడ్‌ను అరికట్టగలం.

3. బొగ్గు వినియోగ తగ్గింపు: సహజ వాయువు, చమురుతోపాటు బొగ్గు కూడా ఒక శిలాజ ఇంధనమే. కానీ ఈ సమావేశంలో కేవలం బొగ్గు వినియోగ తగ్గింపునకు సంబంధించి మాత్రమే ప్రత్యేక ప్రస్తావన చేశారు.(గతంలో 2021లోనే గ్లాస్గో సమావేశంలో బొగ్గు వినియోగానికి సంబంధించి నిర్ణయం తీసుకోవడమే దీనికి కారణం). కార్బన్ క్యాప్చర్, స్టోరేజ్ ఏర్పాటు లేని కొత్త బొగ్గు ఆధారిత విద్యుదుత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయరాదని తొలుత ఈ సమావేశంలో నిర్ణయించారు. అయితే భారతదేశంలో 75.1% విద్యుత్ అవసరాలకు బొగ్గుపైనే ఆధారపడుతున్నాం. అదేవిధంగా చైనా, దక్షిణాఫ్రికా వంటి దేశాలు సైతం అత్యధికంగా బొగ్గుపైనే తమ శక్తి అవసరాలకు ఆధారపడుతున్న దృష్ట్యా ఈ ప్రతిపాదనను భారత్‌తోపాటు ఆయా దేశాలు కూడా తీవ్రంగా వ్యతిరేకించాయి. అందువల్ల గ్లాస్గోలో ప్రతిపాదించిన దశలవారీ విరమణ విధానంలో బొగ్గు వినియోగాన్ని క్రమంగా తగ్గించుకుంటూ రావాలని నిర్ణయించారు.

4. మీథేన్ వాయు ఉద్గారాల నియంత్రణ: హరిత గృహ వాయువుల్లో కార్బన్‌డైయాక్సైడ్‌తోపాటు మీథేన్ కూడా అత్యధికంగా ప్రభావం చూపుతున్న వాయువు. మొత్తం ఉద్గారాల్లో మీథేన్ శాతం 25%. అయినప్పటికీ ఇది కార్బన్‌డైయాక్సైడ్ కంటే 80% అధికంగా గ్లోబల్ వార్మింగ్‌కు కారణమవుతోంది. కాబట్టి ఈ వాయువుపై నియంత్రణ అనేది గ్లోబల్ వార్మింగ్ తగ్గింపునకు భారీగా సహకరిస్తోంది. అయితే మీథేన్ వాయువు అధికంగా వ్యవసాయం, పశువుల ద్వారానే విడుదల అవుతుంది. భారత్ వంటి వ్యవసాయాధార దేశాల్లో మీథేన్‌పై నియంత్రణ అనేది తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది. కాబట్టి భారత్ వంటి వ్యవసాయ ప్రాధాన్య దేశాలు వ్యతిరేకించడంతో ఈ సమావేశం ఎలాంటి నిర్ణయాలు తీసుకోపోయింది. కేవలం మీథేన్‌ను నియంత్రించాలని మాత్రమే సంకల్పించారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చారు.

5. లాస్ అండ్ డ్యామేజ్ ఫండ్: తమ ఉద్గారాలు అతి తక్కువగా ఉన్నప్పటికీ, వాతావరణ మార్పుల కారణంగా తీవ్ర విపత్తులకు లోనైన పేద దేశాల, దీవుల పరిరక్షణకు నిధులు సమకూర్చే నిమిత్తం 'లాస్ అండ్ డ్యామేజ్ ఫండ్'ను ఏర్పాటుచేయాలని కాప్-27లో నిర్ణయించారు. కానీ ఆ దిశగా చర్యలు సాధ్యపడలేదు.

ఉద్గారాలను అధికస్థాయిలో విడుదల చేస్తున్న అభివృద్ధి చెందిన పారిశ్రామిక దేశాల ఆర్థిక సౌజన్యంతో ఈ నిధికి ఆర్థిక వనరులు సమకూరుతాయి. కాప్-28 సమావేశంలో తొలిరోజే లాస్ అండ్ డ్యామేజ్ ఫండ్‌ను ఏర్పాటుచేసి, సమావేశం ముగిసే నాటికి వివిధ దేశాలు ప్రకటించిన నిధులను రాబట్టింది. ఈవిధంగా మొత్తం 800 మిలియన్ డాలర్లు సమకూరాయి.

6. గ్లోబల్ గోల్ అడాప్టేషన్: దేశాల వారీగా ఉద్గారాల తగ్గింపు లక్ష్యంలో చేరనున్న స్థాయిలను వివిధ సూచికల ఆధారంగా సమీక్షించే ఈ పద్ధతిని అభివృద్ధి చెందుతున్న దేశాలు ఏనాటి నుంచో డిమాండ్ చేస్తున్నాయి. దేశాలు స్థానిక స్థాయిలో కలిగి ఉండాల్సిన లక్ష్యాలపై ఒక గ్లోబల్ ఫ్రేమ్‌వర్క్ ఏర్పాటు చేయడం ద్వారా మరింత నిబద్ధతతో ఉద్గారాల తగ్గింపు సాధ్యమవుతుంది. ఈవిధంగా గ్లాస్గో సమావేశంలో ఫ్రేమ్‌వర్క్ రూపకల్పన, విధివిధానాల నిర్ణయానికి రెండు సంవత్సరాల వ్యవధి గల వర్క్ ప్రోగ్రామ్‌ను ఏర్పాటు చేశారు. ఈ వర్క్ ప్రోగ్రామ్ ప్రపంచ దేశాలన్నింటికీ కొన్ని ముఖ్య సార్వజనీన లక్ష్యాలను గుర్తించింది. అవి వాతావరణ సంబంధిత నీటి కొరతను తగ్గించడం, వ్యవసాయ, ఆరోగ్య రంగాల పరంగా వాతావరణ ప్రతికూలతలను ఎదుర్కోవడం వంటి అంశాలు దీనిలో ఉన్నాయి. ఈ ఫ్రేమ్‌వర్క్‌ను కాప్-28 ఆమోదించడం ద్వారా క్షేత్రస్థాయిలో దేశాల వారీగా లక్ష్యాల సాధనకు మార్గం ఏర్పడింది.

7. గ్లోబల్ కూలింగ్ ప్లెడ్జ్: శీతలీకరణకు సంబంధించిన ఉద్గారాల తగ్గింపునకు కలిసి పనిచేయడానికి 66 దేశాలు ఒక తాటిపైకి వచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా అన్నిరకాల శీతలీకరణ సంబంధిత ఉద్గారాలను 2050 నాటికి 2022 స్థాయులతో పోల్చితే కనీసం 68% తగ్గింపునకు కృషి చేయాలని నిర్ణయించారు.

8. అణు విద్యుత్ సామర్థ్యం మూడింతల పెంపు: 2050 నాటికి ప్రపంచ అణు విద్యుత్ ఉత్పత్తిని మూడింతలు చేయాలని 22 దేశాలు కలిసి ఒక అంగీకారానికి వచ్చాయి.

9. ఛాంప్ ఇనీషియేటివ్: వాతావరణ మార్పులకు సంబంధించి ఇనీషియేటివ్ కాప్-28 వేదికగా తీసుకున్నారు. వాతావరణ పరిరక్షణ వ్యూహాలకు సంబంధించిన ప్లానింగ్, నిధుల సమీకరణ, కార్యాచరణ, పర్యవేక్షణపరమైన సమర్థ విధానాలకు సంబంధించి పరస్పర సహకారానికి చేసిన ఏర్పాటు ఇది.

10. క్లయిమేట్ ఫినాన్స్: యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ ప్రకారం న్యూ కలెక్టివ్ క్వాంటిఫైడ్ గోల్ ఫర్ క్లయిమేట్ ఫినాన్స్‌కు సంపన్న దేశాలు 2025లో 500 బిలియన్ డాలర్లు సమకూర్చాల్సి ఉంది. దీనిలో 250 బిలియన్ డాలర్లు మిటిగేషన్(నష్ట నివారణ), 100 బిలియన్ డాలర్లను ఆడాప్షన్(స్వీకరణ), 150 బిలియన్ డాలర్లను లాస్ అండ్ డ్యామేజ్ కోసం వినియోగిస్తారు. ఈవిధంగా వాతావరణ మార్పులను అరికట్టడానికి క్లయిమేట్ ఫినాన్స్ వెచ్చింపుల ద్వారా కృషి చేయనున్నారు.

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/Ga2GoTbలో చదవండి.

లోటుపాట్లు

1. శిలాజ ఇంధన వినియోగం తగ్గింపుపై నిర్దిష్ట లక్ష్యాలు, కాల అవధులపరంగా ఎలాంటి నిర్ణయాలు లేవు. ప్రతిపాదిత ఫేజ్-ఔట్(ఉపహరణ) బదులు కేవలం ట్రాన్సిషనింగ్ అవే(క్రమంగా వైదొలగడం) అనే పదాన్ని వినియోగించారు. తద్వారా లక్ష్యం నీరు కారుతుందని, ఈ పోడకతో 2050 నాటికి శిలాజ ఇంధనాల వినియోగం నికర శూన్యానికి తీసుకురావడం సాధ్యం కాదని కొన్ని దేశాలు నిరసిస్తున్నాయి.

2. పునరుత్పాదక ఇంధన వనరుల ఉత్పత్తి సామర్థ్యాల పెంపునకు లక్ష్యాలనైతే నిర్దేశించారు కానీ వాటి సాధనకు ఎలాంటి హామీలు తీసుకోలేదు.

3. శిలాజ ఇంధన కట్టడిలో కేవలం బొగ్గుకే ప్రాధాన్యం ఇవ్వడం, 60 శాతం కర్బన ఉద్గారాలకు కారణమవుతున్న ఇతర శిలాజ ఇంధనాలైన చమురు, సహజ వాయువులకు సంబంధించి ఎలాంటి ప్రస్తావన లేకపోవడం విమర్శలకు దారితీసింది. బొగ్గు దశలవారీ నియంత్రణ ఏవిధంగా సాధ్యమవుతుందో, ఏ స్థాయి నుంచి మరే స్థాయికి తగ్గించాలో అనే అంశాలపై స్పష్టమైన విధానాలు లేకపోవడంతో దీని సాధనకు ఆదిలోనే హంసపాదు పడింది. అదేవిధంగా మీథేన్ విషయంలోనూ ఇదే సమస్య ఏర్పడుతోంది.

4. లాస్ అండ్ డ్యామేజ్ ఫండ్‌కు ఏటా 400 బిలియన్ డాలర్లు సమకూరితేగానీ పేద దేశాలకు సంభవిస్తున్న నష్టాలను భర్తీ చేయడం సాధ్యంకాదని అంచనా. అయితే ఈ సమావేశంలో ధనిక దేశాలు హామీపడిన మొత్తం కేవలం 700 మిలియన్ డాలర్లనే అవి సమకూర్చాయి. ఇది ప్రస్తుతం ఉన్న అవసరతలో కేవలం 0.27 మాత్రమే. కాబట్టి ధనిక దేశాలు చేస్తున్న పర్యావరణ హనన స్థాయిలోనే అవి సమకూర్చే నిధులు కూడా ఉండాలనే వాదన వినిపిస్తోంది.

అయితే ఒక అతిపెద్ద చమురు దేశంలో, ప్రపంచంలోనే అతిపెద్ద చమురు సంస్థ అధినేత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శిలాజ ఇంధనాల కట్టడికి, పునరుత్పాదక ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగం పెంపునకు అనుగుణంగా తీసుకున్న నిర్ణయాలు ఆశావాహ భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాయని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు.

అయితే ఈ ఏడాదిలో 80 రోజులకు పైగా పారిశ్రామిక పూర్వయుగ స్థాయి కన్నా 1.5 డిగ్రీల సెల్సియస్ పైనే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 2023 సంవత్సరాన్ని అధిక ఉష్ణోగ్రతలు నమోదైన సంవత్సరంగా గుర్తించారు. ఈ నేపథ్యంలో జరిగిన కాప్-28 సమావేశంలో 2030 వరకు సాధించాల్సిన లక్ష్యాల పరంగా తీసుకున్న విధాన నిర్ణయాలు, నిర్ణయించుకున్న లక్ష్యాలను చేరడానికి పూర్తిస్థాయిలో సహకరించవన్నది జగమెరిగిన సత్యం. అయితే దేశాల పరంగా వైయక్తింగా చూపించే నిబద్ధత మాత్రమే ప్రస్తుత తరుణంలో పర్యావరణ పరిరక్షణకు బాసట కాగలదని నిపుణుల భావన.

భారత్ చొరవలు

1. గ్రీన్ క్రెడిట్ ఇనీషియేటివ్: వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు దేశాలు స్వచ్ఛందంగా చేపట్టే పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు అనుసంధానతను కలిగించే చొరవ ఇది. దీని కోసం ఈ కార్యక్రమంలో ఒక వెబ్ ప్లాట్‌ఫాంను కూడా ఏర్పాటు చేశారు. ఇది వివిధ దేశాలు పాటిస్తున్న అత్యుత్తమ విధానాలు, చేపట్టిన పాలసీలు, పర్యావరణ అనుకూల విధానాల గురించిన సమాచారానికి, సహకారానికి, విజ్ఞాన మార్పిడికి ఒక వేదికగా ఉపయోగపడుతుంది.

ఈ ఇనీషియేటివ్‌లో భాగంగా నిరుపయోగంగా ఉన్న వ్యర్థ భూముల్లో, నదీ పరివాహక ప్రాంతాల వెంబడి చెట్ల పెంపకం ద్వారా అక్కడి ఆవరణ వ్యవస్థను పునరుజ్జీవింప చేయడం వంటి చర్యలకు గ్రీన్ క్రెడిట్‌లు జారీ చేస్తారు.

2. గ్లోబల్ రివర్ సిటీస్ అలయెన్స్: నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగ ప్రాజెక్టులో భారత్ విస్తృత అనుభవం దృష్ట్యా 11 దేశాలు కాప్-28 వేదికగా తమ దేశాల్లోని నదీప్రాంత పట్టణాల అభివృద్ధికి భారత్ నేతృత్వంలో ఒక కూటమిగా ఏర్పడ్డాయి. ఈ కార్యక్రమంలో భాగంగా 11 దేశాల్లోని 275కు పైగా నదీతీర పట్టణాలను పర్యావరణహితంగా తీర్చిదిద్దవచ్చు. నదీ పరిరక్షణ, సుస్థిర నీటి యాజమాన్యం, నదీ కేంద్రిత సుస్థిరాభివృద్ధి సంబంధిత పరస్పర సహకారం, విజ్ఞాన మార్పిడి ఈ దేశాల మధ్య ఏర్పడుతుంది. హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మినిస్ట్రీకి చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ అర్బన్ అఫైర్స్ ఈ కూటమిని సెక్రటేరియెట్‌గా వ్యవహరిస్తుంది.

3. ఫేజ్-2 ఆఫ్ లీడర్‌షిప్ గ్రూప్ ఫర్ ఇండస్ట్రీ ట్రాన్సిషన్: సమ్మిళిత, విచక్షణాయుత పారిశ్రామిక పరివర్తనకు సంబంధించిన చొరవ ఇది. తక్కువ కర్బన ఉద్గారాలు గల సాంకేతికతలకు సంబంధించి పరస్పర సహకారం, సాంకేతికతల బదిలీ, పర్యావరణహిత పారిశ్రామికత వైపుగా మారడానికి అభివృద్ధి చెందుతోన్న దేశాలకు ఆర్థికంగా సహకరించడం వంటి అంశాలు ఈ చొరవలో భాగం.

4. క్వాడ్ క్లయిమేట్ వర్కింగ్ గ్రూప్ ఆన్ లోకలైజ్డ్ క్లయిమేట్ యాక్షన్: సుస్థిర జీవన విధానాన్ని అభివృద్ధి చేసేందుకు క్లయిమేట్ యాక్షన్ ప్లాన్స్‌లో స్థానిక కమ్యూనిటీలో - స్థానిక ప్రభుత్వాల తోడ్పాటును సమీకరించేందుకు చేపట్టిన చొరవ ఇది.



ఎం.బాలలత,
సివిల్స్ మెంటార్

నవ్య | చిత్రజ్యోతి





న్యూ ఇయర్... న్యూ లుక్స్

కొత్త సంవత్సరం కొత్త లుక్స్‌తో సినీ ప్రపంచానికి నూతన శోభను తెచ్చే పనిలోవున్నారు మన స్టార్స్. రేపు సంక్రాంతికి వెంకటేశ్ 'సైంధవ్', నాగార్జున 'నా సామి రంగ', మహేశ్ 'గుంటూరుకారం', రవితేజ 'ఈగల్', తేజా సజ్జా 'హను-మాన్' సినిమాలు సందడి చేయనున్నాయి. సంక్రాంతి అంటే సినిమాల పండగ. పండుగ సినిమాలు కాబట్టి ప్రమోషన్ల హడావిడి కామన్. అయితే.. వచ్చే నెలలో విడుదలయ్యే సినిమాలు కూడా ఈ సంక్రాంతి సీజన్‌ని వదలట్లేదు. పనిలోపనిగా ఆ సినిమాల న్యూ లుక్కుల్ని కూడా విడుదల చేసేస్తూ హంగామాను రెట్టింపు చేస్తున్నారు నిర్మాతలు. పండగ సినిమాలైన వెంకటేశ్ 'సైంధవ్', రవితేజ 'ఈగల్' న్యూలుక్కుల్ని సదరు నిర్మాతలు కొత్త ఏడాది తొలిరోజున విడుదల చేశారు. వెంకటేశ్ సినిమా అంటే భావోద్వేగాల సమ్మిళితంగా ఉంటుంది. అందుకు తగ్గట్టే ఈ న్యూలుక్ ఉంది. కూతురుతో ఆడుకుంటున్న తండ్రిలా వెంకటేశ్ ఈ లుక్‌లో కనిపిస్తున్నారు. శైలేష్ కొలను ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. ఇక సోమవారం విడుదలైన మరో పండగ సినిమా న్యూలుక్ రవితేజ 'ఈగల్'ది. ఈ లుక్‌లో స్టైలిష్‌గా అండర్‌వరల్డ్ డాన్‌ని తలపిస్తున్నారు రవితేజ. ఏదేమైనా ఈ న్యూలుక్స్ సినిమాలపై అంచనాలు పెంచేలా ఉన్నాయని చెప్పక తప్పదు. ఇక సోమవారం విడుదలైన మరో న్యూలుక్ ఎన్టీయార్ 'దేవర'ది. ఇది పండుగ సినిమా కాదు. ఏప్రిల్ 5న విడుదల కానుంది. అయితే.. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ గ్లింప్స్‌ని ఈ నెల 8న విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా సోమవారం తారక్ న్యూలుక్‌ని మేకర్స్ విడుదల చేశారు. అలలతో ఎగసిపడే సముద్రంలో బోట్‌పైన ఠీవీగా నిలబడ్డ తారక్‌ని ఈ లుక్‌లో చూడొచ్చు. మాస్‌ని మెప్పించేలా ఈ లుక్ ఉందని చెప్పొచ్చు. కొరటాల శివ దర్శకత్వంలో రెండు భాగాలుగా తెరకెక్కనున్న ఈ సినిమాలో జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. వీటితో పాటు గోపీచంద్ 'భీమా', గల్లా అశోక్ హీరోగా నటిస్తున్న రెండో సినిమా, అంజలి ప్రధానపాత్రలో రూపొందుతోన్న 'గీతాంజలి మళ్లీ వచ్చింది' చిత్రాల పోస్టర్లను కూడా సదరు చిత్రాల నిర్మాతలు విడుదల చేశారు. మొత్తానికి పండక్కి విడుదలయ్యే సినిమాలతోపాటు, నిర్మాణంలో ఉన్న సినిమాల న్యూలుక్కులు కూడా తోడవ్వడంతో అటు మీడియా, ఇటు సోషల్‌మీడియాలు కళకళలాడి పోతున్నాయి.





మా జోలికొస్తే మాకడ్డువస్తే మామూలుగా ఉండదు..

క్లాస్ కేరక్టర్ చేసినా మాస్ కేరక్టర్ చేసినా ఒదిగిపోయి నటించడం నాగార్జున ప్రత్యేకత. రానున్న సంక్రాంతికి 'నా సామిరంగ' అంటూ బాక్సాఫీస్‌పై యుద్ధానికి సిద్ధమయ్యారు నాగ్. విజయ్ బిన్ని దర్శకత్వంలో శ్రీనివాస్ చిట్టూరి నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 14న సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ సాంగ్, లిరికల్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. 'మాజోలికొస్తే.. మాకడ్డువస్తే.. మామూలుగా వుండదు.. నా సామిరంగ.. ఈ గీత తొక్కితే.. మా సేత సిక్కితే.. మామూలుగా ఉండదు.. నా సామిరంగ' అంటూ హీరో పాత్ర లక్షణాలను



తెలియజేస్తూ చంద్రబోస్ రాసిన ఈ పాటను మాస్ మెచ్చేలా ఎం.ఎం.కీరవాణి స్వరపరిచారని, కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్ హై ఎనర్జీతో ఈ పాటను ఆలపించారని, నాగార్జున, అల్లరి నరేశ్, రాజ్ తరుణ్‌లతోపాటు మూడు వందలమంది డాన్సర్స్ పాల్గొనగా దినేశ్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించిన ఈ పాట సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు. 'స్నేహం, భావోద్వేగాల మేళవింపుగా రూపొందిన 'నా సామిరంగ' సంక్రాంతికి పర్‌ఫెక్ట్ మూవీ అని వారు అన్నారు. ఆశికా రంగనాథ్ కథానాయికగా నటిస్తున్న ఈ హైబడ్జెట్ చిత్రానికి కెమెరా: దాశరథి శివేంద్ర, కథ, మాటలు: ప్రసన్నకుమార్ బెజవాడ.



పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త ఏడాదిని ఆహ్వానిస్తూ కమల్‌హాసన్ కుటుంబం ఆదివారం రాత్రి సందడి చేసింది. చెన్నైలోని కమల్ ఇంట్లో జరిగిన ఈ వేడుకలకు సుహాసిని, ఆమె భర్త మణిరత్నం, శ్రుతీ హాసన్, ఆమె బాయ్ ఫ్రెండ్ శంతను హజారికా తదితరులు హాజరయ్యారు. ఈ వేడుకల్లో కమల్, శ్రుతి పాత తమిళ పాటలు పాడి సందడి చేశారు.

సుందరం మాస్టారి కథ



హర్ష చెముడు, దివ్య శ్రీపాద ముఖ్య తారలుగా రూపొందుతున్న చిత్రం 'సుందరం మాస్టారు'. కల్యాణ్ సంతోష్ దర్శకత్వంలో రవితేజ, సుధీర్ కుమార్ కుర్రు నిర్మిస్తున్న ఈ చిత్రం ఫిబ్రవరి 16న విడుదల కానుంది. ఇంతవరకూ కమెడియన్‌గా మెప్పించిన హర్ష ఈ సినిమాలో తొలిసారిగా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. కొత్త సంవత్సరం సందర్భంగా సుందరం మాస్టారు అటెండెన్స్ ప్రోమోను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ సినిమా ఎంత వినోదభరితంగా ఉంటుందనేది ఈ ప్రోమో చూస్తే అర్థమవుతుంది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'సుందరం అనే ప్రభుత్వ టీచర్ చుట్టూ తిరిగే కథ ఇది. మిర్యాల మెట్ట అనే మారుమూల పల్లెలో ఇంగ్లీషు టీచర్‌గా వెళ్లిన సుందరం దగ్గరకి ఎటువంటి విద్యార్థులు వస్తారు, వారికి అతను ఇంగ్లీషు ఎలా నేర్పించాడు అనే అంశాలను వినోదభరితంగా చెప్పాం.' అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: శ్రీచరణ్ పాకాల, సినిమాటోగ్రఫీ: దీపక్ ఎరెగడ.

వచ్చే నెల్లో రకుల్ పెళ్లి



పంజాబీ భామ రకుల్ ప్రీత్ సింగ్, ఆమె బాయ్‌ఫ్రెండ్, నిర్మాత జాకీ భగ్నానీ పెళ్లి తేదీ ఫిక్స్ అయింది. మూడేళ్ల నుంచి ప్రేమలో ఉన్న ఈ జంట ఫిబ్రవరి 22న జరిగే వివాహంతో ఒకటి కానుంది. 'రకుల్, జాకీల పెళ్లి వచ్చే నెల 22న గోవాలో జరుగుతుంది.



ఆర్భాటాలు ఏమీ లేకుండా అతి కొద్దిమంది కుటుంబ సభ్యులు, స్నేహితుల మధ్య పెళ్లి చేసుకోవాలని వారు నిర్ణయించుకున్నారు. ప్రస్తుతం జాకీ బ్యాంకాక్‌లో స్నేహితులతో బ్యాచ్‌లర్ పార్టీతో బిజీగా ఉన్నారు. రకుల్ కూడా థాయ్‌లాండ్‌లోనే ఉంది' అని ఆంగ్ల వెబ్ సైట్లు వెల్లడించాయి. నూతన సంవత్సరం తొలి రోజున వచ్చిన ఈ తీపి కబురుతో రకుల్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 2021 అక్టోబర్‌లో తన పుట్టిన రోజున జాకీతో తను ప్రేమలో ఉన్న విషయాన్ని రకుల్ బయట పెట్టింది. అతనే తన ప్రపంచం అని కూడా పేర్కొంది. ఇక అప్పటినుంచి ఏ పార్టీకి వెళ్లినా ఇద్దరూ కలసే వెళుతున్నారు. వీర్దిద్దరి పెళ్లి త్వరలో జరుగుతుందనే వార్తలు కొంతకాలంగా వినబడుతున్నాయి కానీ ఇద్దరూ ఆ విషయం గురించి ఎక్కడా స్పందించలేదు. పెళ్లి గురించి తొందరపడడం లేదని రకుల్ ఇటీవలే చెప్పారు. ఇది జరిగిన నెల రోజులకే ఈ పెళ్లి వార్త బయటకు వచ్చింది. రకుల్ ప్రస్తుతం తెలుగులో ఏ సినిమాలు చేయడం లేదు కానీ కమల్‌హాసన్ నటిస్తున్న 'ఇండియన్ 2'లో కీలక పాత్ర పోషిస్తున్నారు. జాకీ నిర్మించిన 'బడే మియా ఛోటే మియా' చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.

అప్పుడు మున్నాభాయ్ తప్పక వస్తాడు



రాజ్‌కుమార్ హిరాణీ దేశం గర్వించదగ్గ దర్శకుల్లో ఒకరు. వందశాతం సక్సెస్‌రేట్ ఉన్న అతికొద్ది మంది దర్శకుల్లో ఆయన కూడా ఒకరని నిస్సంకోచంగా చెప్పొచ్చు. ఆయన తీసిన సినిమాలన్నీ అద్భుతాలే. రీసెంట్‌గా వచ్చిన 'డంకీ' సైతం మూడొందలకోట్ల పైచిలుకు వసూళ్లను రాబట్టడమేకాక, విమర్శకుల ప్రశంసలు అందుకుంది. 'డంకీ' వసూళ్ల గురించి ఇటీవల ఆయన మాట్లాడుతూ ' ఈసినిమా వసూళ్లను భారీ స్థాయిలో మేం ఆశించలేదు. కారణం ఇది కమర్షియల్ మాస్ సినిమా కాదు. ఇదొక వినోదంతో కూడిన సందేశాత్మక చిత్రం. షారుక్ కూడా ఈ సినిమా విషయంలో క్లారిటీగా ఉన్నాడు. అనుకున్నట్టే స్లోగా పికప్ అవుతోంది. ప్రస్తుతమైతే కలెక్షన్లు నిలకడగా ఉన్నాయి' అని చెప్పారు హిరాణీ.. 'మున్నాభాయ్' ఫ్రాంచైజీ గురించి మాట్లాడుతూ 'రెండు భాగాలూ నాకు మంచి పేరు తెచ్చాయి. వసూళ్ల పరంగా కూడా రికార్డులు సృష్టించాయి. మూడో భాగం చేయాలని ఉంది. సగం స్క్రిప్ట్ కూడా రెడీగా ఉంది. అయితే.. తొలి రెండు భాగాల స్థాయిలో కథ రాకపోతే మాత్రం చేయను. సంతృప్తికరంగా వస్తే తప్పకుండా 'మున్నాభాయ్' మరోసారి మిమ్మల్ని పలకరిస్తాడు' అంటూ చెప్పుకొచ్చారు రాజ్‌కుమార్ హిరాణీ.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/u8RZU9U లో చదవండి.

రాళ్ళు రువ్విన కేసులో నిందితుల విడుదల


ప్రభుత్వాస్పత్రిలో బాధితులతో మాట్లాడుతున్న నక్కా ఆనందబాబు, గాదె వెంకటేశ్వరరావు తదితరులు

- ఆదివారం రాత్రి ఘటనలో 27 మంది అరెస్టు
- సోమవారం రాత్రి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచిన పోలీసులు
- సొంత పూచీకత్తు మీద విడుదలకు ఆదేశం

గుంటూరు, జనవరి 1 : నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గుంటూరులోని సాయిబాబా రోడ్ ఎన్టీఆర్ విగ్రహం సర్కిల్లో ఏర్పాటు చేసిన పశ్చిమ వైసీపీ సమన్వయకర్త, మంత్రి విడదల రజిని కార్యాలయం పై రాళ్ల రువ్విన కేసులో పోలీసులు 30 మందిని అరెస్టు చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రతి ఏటా నూతన సంవత్సరం సందర్భంగా సాయిబాబా రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ కార్యకర్తలు, విద్యార్థులు, టీడీపీ సానుభూతిపరులు కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకోవడం చాలా సంవత్సరాలు గా ఆనవాయితీగా వస్తోంది. దీనిలో భాగంగా ఆదివారం రాత్రి కూడా విద్యార్థులు, యువకులు, టీడీపీ కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసేందుకు వచ్చారు. అయితే సోమవారం ఇదే విగ్రహం పక్కనే ఉన్న భవనంలో పశ్చిమ వైసీపీ కార్యాలయం ఏర్పాటు ప్రారంభించబోతున్నారని అందువల్ల అక్కడ కేక్ కటింగ్ చేయడానికి వీలు లేదని వెళ్లిపోవాలంటూ పోలీసులు హెచ్చరించారు. ఈ విషయమై అక్కడ కొంత గందరగోళం నెలకొంది. దీంతో పోలీసులు వారిని చెదరగొట్టేందుకు ప్రయత్నించగా ఆగ్రహించిన వారిలో ఇద్దరు విడదల రజిని కార్యాలయం పైకి రెండు రాళ్ళ రువ్వారు. దీంతో అద్దం పగిలింది. ఈ ఘటన నేపథ్యంలో ఆందోళనకారులను తరిమేందుకు లాఠీలతో విరుచుకుపడడంతో, కార్యకర్తలు తలోదిక్కు పారిపోయారు. అయితే అక్కడ దొరికిన వారిని దొరికినట్లు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఘటనతో సంబంధం లేని పలువురిని అదుపులోకి తీసుకున్నారు. అదే సమయంలో చర్చి నుంచి తన భార్య రాజ్యలక్ష్మితో కలిసి ఇంటికి వెళ్తున్న పాములపాటి రాంబాబు, ఏం జరుగుతుందని తెలుసుకునేందుకు అక్కడ వారిని అడిగేందుకు ఆగాడు. రాంబాబు పసుపు చొక్కా ధరించి ఉండడంతో పోలీసులు అతనిపట్ల దురుసుగా వ్యవహరించారు. దీంతో పోలీసులకు, రాంబాబుకు మధ్య స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో వెస్ట్ డీఎస్పీ ఆదేశాలతో పోలీసులు ఘటనతో సంబంధం లేని రాంబాబు చొక్కా పట్టుకొని ఈడ్చుకుంటూ స్టేషన్‌కి తీసుకెళ్లారు. అదే విధంగా నగరంలో నూతన సంవత్సర వేడుకలో భాగంగా ద్విచక్ర వాహనాలపై తిరుగుతున్న అనేక మందిని పోలీసులు ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకున్నారు. వైసీపీ కార్యాలయంపై రాళ్లు రువ్విన ఘటనతో సంబంధం లేని అనేకమందిని కూడా కేసులో నిందితులుగా చేర్చారని టీడీపీ నాయకులు ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు కనపర్తి శ్రీనివాసరావు, కార్పొరేటర్ వేములపల్లి శ్రీరాం ప్రసాద్ (బుజ్జి), రావిపాటి సాయికృష్ణ, రాంబాబు భార్య రాజ్యలక్ష్మి తదితరులు ఉదయం పట్టాభిపురం పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. స్టేషన్లో కొందరిని, లాకప్‌లో మరి కొందరిని నిర్బంధించడంతో ఆయా నేతలు తీవ్ర ఆగ్రహం చేశారు. వారేమైనా బందిపోటు దొంగలా వారిని ఏకంగా లాకప్‌లో నిర్బంధిస్తారా అంటూ వారు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన రాంబాబు భార్య రాజ్యలక్ష్మి పోలీసులు వ్యవహరించిన తీరు పట్ల తీవ్ర ఆందోళన, ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ పెద్ద సంఖ్యలో యువకులు పోలీసులు గుమికూడి ఉండడంతో ఏం జరిగిందో కనుక్కునేందుకు ఆగితే పచ్చ చొక్కా ధరించారనే కారణంతో ఆయనను పోలీసులు అన్యాయంగా అరెస్ట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా సంబంధం లేని కొండ్రగుంట శ్రీనివాస్ అనే వ్యక్తిని కూడా అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా రాంబాబును అక్రమంగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారనే విషయం తెలుసుకున్న తాడికొండ మాజీ ఎమ్మెల్యే గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్, కొండ్రగుంట శ్రీనివాస్, కోవెలమూడి రవీంద్ర (నాని), తదితరులు పట్టాభిపురం స్టేషన్‌కి వెళ్లి సీఐని కలిసి వారికి ఘటనతో సంబంధం లేదని విడుదల చేయాలని కోరారు. అయితే పోలీసులు తమ వద్ద వీడియోలు, ఆధారాలు ఉన్నాయని పోలీసులు స్పష్టం చేశారు. కాగా ఈ కేసులో పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిపై ఐపీసీ 143 147 324 353 427 506 రెడ్ విత్ 149 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పట్టాభిపురం సీఐ వీరేంద్ర బాబు తెలిపారు. అందులో 27 మందిని జీజీహెచ్‌లో వైద్య పరీక్షలకు తరలించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, పార్టీ నాయకులు కనపర్తి శ్రీనివాసరావు, మన్నవ సుబ్బారావు, వేములపల్లి శ్రీ రామ్ ప్రసాద్, మహమ్మద్ నజీర్, ముజీబ్‌ల తోపాటు రావిపాటి సాయికృష్ణ తదితరులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు జీజీహెచ్‌కు చేరుకొని విద్యార్థులకు సంఘీభావం ప్రకటించారు. పోలీసులు సంబంధం లేని వారిని అక్రమంగా అరెస్టు చేశారని , పచ్చ చొక్కా తొడుక్కుంటే ఎలా అరెస్టు చేస్తారని మాజీ మంత్రి ఆనందబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనతో సంబంధం లేని నాయకులపై తప్పుడు కేసులు బనాయించి వేధించడం దుర్మార్గమన్నారు. అనంతరం వారందరినీ అమరావతి రోడ్ లోని 5వ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయాధికారి పొన్నూరు బుజ్జి ఇంటికి తీసుకెళ్లగా, ఇంత మందిని ఇంటి వద్దకు ఎందుకు తీసుకొచ్చారని తానే కోర్టుకు వస్తానని ఆమె చెప్పడంతో తిరిగి వారందరినీ సోమవారం అర్ధరాత్రి జిల్లా కోర్టుకు తరలించారు. అక్కడ టీడీపీ కార్యకర్తలు, విద్యార్థుల తరపున టీడీపీ లీగల్ సెల్ న్యాయవాదులు దొడ్డాల కోటేశ్వరరావు, మాగులూరి హరిబాబు, శ్రీరాం రాజీవ్, ఆనంద్ తదితర న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయాధికారి వారిని సొంత పూచీకత్తు మీద విడుదల చేయాలని ఆదేశించారు. ఇదిలాఉంటే లక్ష్మీపురంలో రోడ్డుకు అడ్డంగా ఉన్నాయని వైసీపీ ఫ్లెక్సీలను టీడీపీ కార్యకర్తలు చించడంతో వారిని వైసీపీ వర్గీయులు కొట్టారని, కారు అద్దాలు పగలకొట్టారని, అందుకు ప్రతి గానే మంత్రి కార్యాలయంపై గుర్తు తెలియని వ్యక్తులు రాళ్ళు రువ్వినట్లు టీడీపీ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.

అమృతభారత్ ఎక్స్‌ప్రెస్‌కు స్వాగతం పలుకుతున్న బీజేపీ నాయకులు, అధికారులు



అమృత భారత్ ఎక్స్‌ప్రెస్‌కు తెనాలిలో ఘన స్వాగతం


తెనాలి క్రైం, జనవరి 1: ప్రధాని నరేంద్రమోదీ శనివారం నూతనంగా ప్రారంభించిన అమృతభారత్ ఎక్స్‌ప్రెస్ సోమవారం ఉదయం 7.38 గంటలకు తెనాలి రైల్వే స్టేషన్‌కు చేరుకుంది. బీజేపీ నాయకులు, రైల్వే అధికారులు, పట్టణ ప్రజలు ఈ ఎక్స్‌ప్రెస్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ ఎక్స్‌ప్రెస్ పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా నుండి బెంగుళూరు మధ్య నడుస్తుంది. ఈ రైలు గంటకు 130కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. దీనికి మొత్తం 22కోచ్‌లు ఉంటాయి. ఇందులో 12సెకండ్ క్లాస్, 8 అన్ రిజర్వుడు, 3 టైర్‌స్లీపర్ కోచ్‌లు, 2గార్డు కంపార్టుమెంట్‌లు ఉంటాయి. ఎన్నో ప్రత్యేకతలు ఉన్నటువంటి ఈ బోగీల్లో అధునాతన లగేజ్ ర్యాకులు, ఆకర్షణీయమైన సీట్ లేఔట్లు ఏర్పాటుచేశారు. దీనికి మన రాష్ట్రంలో విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంటలో స్టాపులు కల్పించారు. ఈ రైలు ఏర్పాటులో ప్రధాన ఉద్దేశం దూర ప్రాంతాలకు ప్రయాణించే దిగువ మధ్య తరగతి వర్గాలకు మెరుగైన సేవలు అందించడం అని స్టేషన్ మాస్టర్ రమణ తెలిపారు. ఈ ఎక్స్‌ప్రెస్‌కు స్వాగతం పలికిన వారిలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాటిబండ్ల రామకృష్ణ, కఠారి వాసుదేవనాయుడు, అన్నవరపు వేణు, బిట్రా కనకదుర్గ, ఆదిత్య, మనపురాజు కనకదుర్గ, కడియాల నందకిషోర్, యోగానంద కిషోర్, రైల్వే అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

ఫ్లెక్సీల రాజకీయం

- రాత్రికి రాత్రి టీడీపీ ఫ్లెక్సీల తొలగింపు
- తెల్లారేసరికి వెలసిన వైసీపీ ఫ్లెక్సీలు
- అధికార పార్టీకి అండగా పంచాయతీ అధికారులు


ప్రత్తిపాడు ప్రధాన రహదారిలో టీడీపీ ఫ్లెక్సీ తీసివేసి కట్టిన వైసీపీ ఫ్లెక్సీ


యడ్లపాడు సెంటర్‌లో వైసీపీ వర్గీయులు చింపివేసిన టీడీపీ ఫ్లెక్సీలు



ప్రత్తిపాడు, జనవరి 1: పంచాయతీ అనుమతి లేకుండా ఎక్కడా ఫ్లెక్సీలు పెట్టడానికి వీలు లేదంటూ ప్రత్తిపాడు పంచాయతీ కార్యదర్శి జాన్‌పీరా ఇచ్చిన ప్రకటన 48 గంటలు గడవక ముందే ప్రత్తిపాడులో అధికార పార్టీకి చెందిన అభ్యర్థి ఫ్లెక్సీలు దర్శన మిచ్చాయి. అంతకు ముందు ప్రత్తిపాడు ప్రధాన రహదారిలో తెలుగుదేశం పార్టీకి చెందిన రామాంజనేయులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలకు అనుమతులు లేవంటూ పంచాయతీ అధికారులు తొలగించారు. ఇలా తొలగించిన రోజుల వ్యవధిలోనే వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త కిరణ్ కుమార్ ఫ్లెక్సీలు తెల్లారే సరికి ప్రత్తిపాడులో దర్శన మిచ్చాయి. నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన ప్రత్తిపాడులో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను తెలియజేస్తూ ఇన్‌చార్జి రామాంజనేయులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు అందరినీ ఆకర్షిస్తున్నాయి. అందులో ఉన్న పథకాలు ప్రజలను ఆలోచింప జేసే విధంగా ఉన్నాయి. దానితో ప్రధాన రహదారిలో ఫ్లెక్సీలు ఉండడానికి వీలు లేదని అధికార పార్టీ పెద్దల నుంచి వచ్చిన ఆదేశాలతో పంచాయతీ అధికారులు రెట్టింపు ఉత్సాహంతో ఫ్లెక్సీలను తొలగించారు. వాటి స్థానంలో ఇప్పుడు గ్రామంలో వైసీపీ ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. పంచాయతీ అధికారుల తీరుపై టీడీపీ నాయకులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

టీడీపీ ఫ్లెక్సీలను చించివేసిన వైసీపీ అల్లరిమూకలు

యడ్లపాడు, జనవరి 1 : యడ్లపాడు హైవే సెంటర్‌లో తెలుగుదేశంపార్టీ నాయకులు, అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఆదివారం రాత్రి చించివేశారు. గ్రామ టీడీపీ నాయకులు ఈ విషయమై స్థానిక పోలీసుస్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకు, టీడీపీ అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఆదివారం అర్ధరాత్రి వైసీపీకి చెందిన కొందరు యువకులు ఓ ఫ్లెక్సీని మూడు వంతులకు పైగా చించి వేయగా మరో ఫ్లెక్సీ పై భాగంలో కొంత భాగాన్ని కోయడంతో పాటు గోడ నుంచి తొలగించారు. సోమవారం ఉదయం గమనించిన టీడీపీ నాయకులు ఎవరు తొలగించారనే విషయమై ఆరా తీశారు. వైసీపీకి చెందిన యువకులు ఫ్లెక్సీలను తొలగించినట్లు తెలుసుకుని వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.



చిన్నమట్లపూడిలో టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన బ్యానర్‌ను చించిన వైసీపీ నాయకులు

- నగరం: మండలంలోని చిన్నమట్లపూడి గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా టీడీపీ నాయకులు ఏర్పాటుచేసిన బ్యానర్లను వైసీపీ కార్యకర్తలు చింపి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని టీడీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి మండిదాస్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వైసీపీకి చెందిన జైనుల్లాతో పాటు మరికొంతమంది యువకులు తాము ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను చించివేశారని తెలిపారు. ఇలాంటి దుందుడుకు చర్యల వల్ల గ్రామాల్లో ప్రశాంత వాతావరణం దెబ్బతినే అవకాశం ఉందని అన్నారు. దీనిపై నగరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు.

అయోధ్య బాల రాముడి అక్షింతల పంపిణీ ప్రారంభం


అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను సీతారామనగర్‌లోని శ్రీశ్రీశ్రీ సీతారామ దేవాలయం నుంచి వితరణని ప్రారంభిస్తున్న బీజేపీ నేత వనమా నరేంద్ర, ఎమ్మెల్యే ముస్తఫా, టీడీపీ ఇన్‌చార్జ్ నసీర్ అహ్మద్

గుంటూరు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): అయోధ్యలో బాలరాముడి స్పర్శనందుకొని వచ్చిన అక్షింతల వితరణని నగరంలో ప్రారంభించారు. సోమవారం మంగళగిరి రోడ్డులోని సీతారామనగర్ 2వ లైనులో ఉన్న శ్రీశ్రీశ్రీ సీతారామ దేవాలయం నందు అయోధ్య అక్షింతల వితరణ కార్యక్రమాన్ని అన్ని పార్టీల నాయకులు ప్రారంభించారు. తొలి రోజున ఆ ఆలయం సమీపంలోని 300 గడపలకు వెళ్లి అక్షింతలను పంపిణీ చేశారు. మంగళవారం నుంచి జిల్లా అంతటా ప్రతీ ఇంటికి అక్షింతలు సీతారాముల చిత్రపటం పంపిణీని ప్రారంభిస్తామని ట్రస్టు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు శాసనసభ్యుడు ముస్తఫా, టీడీపీ గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నసీర్ అహ్మద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర, వికాస తరంగిణి నాయకురాలు లగడపాటి రామలక్ష్మమ్మ, ఆలయ కమిటీ సభ్యులు, శ్రీరామ భక్తులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌పై నుంచి పడి వృద్ధుడి మృతి

నకరికల్లు, జనవరి 1: ట్రాక్టర్‌పై కూర్చున్న వ్యక్తి అదుపు తప్పి కింద పడగా ట్రాక్టర్ మీదుగా పోవటంతో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలోనే వృద్ధుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుండ్లపల్లి గ్రామానికి చెందిన బత్తుల చిన్న వెంకటేశ్వరరావు ఆదివారం అతని ట్రాక్టర్‌పై అంబేద్కర్ కాలనీకి చెందిన కుంభా సాంబయ్య అనే వ్యక్తిని డ్రైవర్ కుడివైపున కూర్చు న్నాడు. డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యంగా ట్రాక్టర్‌ను నడపటంతో ట్రాక్టర్‌పై నున్న సాంబయ్య రోడ్డు మీద కింద పడ్డాడు. కింద పడ్డ సాంబయ్య మీదుగా ట్రాక్టర్ వెళ్లింది. తీవ్రంగా గాయపడిన సాంబ య్యను చికిత్స నిమిత్తం ఎస్‌ఆర్‌ఐ ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగా మార్గంమధ్యలోనే సాంబయ్య మృతి చెందాడు. సాంబయ్య కుమారుడు రామాంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ ఆవుల బాలకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన సీఎం జగన్

- 1476వ రోజుకు చేరిన రైతుల ఆందోళనలు

తుళ్లూరు, జనవరి 1 : ఒక్క ఛాన్స్ ఇవ్వండని రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన ఘనత సీఎం జగన్‌రెడ్డికి దక్కుతుందని అమరావతి రాజధాని నిర్మాణానికి 33వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు పేర్కొన్నారు. బిల్డ్ అమరావతి సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు సోమవారం నాటికి 1476వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి వారు మాట్లాడుతూ అమరావతిని నిర్వీ ర్యం చేయడం కోసమే మూడు రాజధానుల ప్రతిపాదనను సీఎం జగన్‌రెడ్డి తెచ్చారన్నారు. ప్రాంతాల అభివృద్ధి కోసం మూడు రాజధానులు పెడుతున్నానని చెప్పడం హాస్యాస్పదమన్నారు. అభివృద్ధి కోసం అయితే ప్రత్యేక హోదా సాధించాలన్నారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామని చెప్పిన ఇదే జగన్‌రెడ్డి దాని ఊసే లేకుండా చేశారన్నారు. బూటకపు మాటలతో ప్రజలను మభ్యపెట్టటం కొంతకాలం మాత్రమే చెల్లుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నార న్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాలలో ఆందోళనలు కొనసాగాయి.


తుళ్లూరు రైతు ధర్నా శిబిరంలో బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేస్తున్న రైతులు, మహిళలు

హైవే పక్కన యువకుడి మృతదేహం


మృతిచెందిన యువకుడి వివరాలు సేకరిస్తున్న ఎస్‌ఐ చంద్రశేఖర్

భట్టిప్రోలు, జనవరి 1: మండలంలోని గొరిగపూడి సమీపంలో హైవేపై ద్విచక్రవాహన చోదకుడు మృతి చెందాడు. ఎస్‌ఐ అంబటి చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం కృష్ణాజిల్లా చల్లపల్లికి చెందిన గొరిపర్తి రమేష్ (33) గత కొంతకాలంగా భట్టిప్రోలు పంచాయతీ అద్దేపల్లిలో నివాసం ఉంటున్నాడు. సోమవారం ఉదయం చల్లపల్లి వెళ్ళి ద్విచక్రవానంపై తిరిగి మధ్యాహ్నం భట్టిప్రోలు వస్తున్నాడు. ఈ క్రమంలో గొరిగపూడి సమీపంలో హైవే పక్కన ద్విచక్రవాహనంతో పాటుగా రమేష్ మృతి చెంది ఉండడాన్ని 108 వాహనం సిబ్బంది గమనించి 100కి డయల్ చేయగా సంఘటనా స్థలానికి చేరుకున్నామన్నారు. హైవే పక్కన ఉన్న రమేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించామన్నారు. ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉందన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చంద్రశేఖర్ చెప్పారు.

వర్సిటీలో రవీంద్రనాథ్ ఠాగూర్ విగ్రహావిష్కరణ


రవీంద్రనాథ్ ఠాగూర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న వీసీ రాజశేఖర్ తదితరులు

పెదకాకాని, జనవరి 1: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. వర్సిటీ పాలన భవనం రవీంద్రనాథ్ ఠాగూర్ పేరుతో కార్యకలాపాలు కొనసాగిస్తుంది. ఆ భవనానికి ఎదురుగా స్క్రాప్‌తో తయారు చేసిన ఠాగూర్ విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. నూతన సంవత్సరం సందర్భంగా వీసీ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆసియాలో తొలి నోబెల్ బహుమతి పొందిన వ్యక్తిగా రవీంద్ర నాథ్ ఠాగూర్ నిలుస్తారని అన్నారు. ఆయనలోని కృషి, పట్టుదల ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ బి.కరుణ, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ ప్రమీలరాణి, ప్రొఫెసర్ సిద్దయ్య, ఈ శ్రీనివాసరెడ్డి, అధ్యాపక సంఘం అధ్యక్షుడు డాక్టర్ బట్టు నాగరాజు, డాక్టర్ కే అబ్రహం లింకన్, విగ్రహం రూపకర్త శ్రీనివాస్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రవిశంకర్‌రెడ్డి, ఇంజనీర్ కుమార్‌రాజా, డీఈఈ కే సుబ్బారావు, దినసరి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జి.రాము తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS

రియల్ ఎస్టేట్

- Happy New Year. గుంటూరు జిల్లాలో శ్రీభ్రమరాంబపురం కాలనీ UDA అప్రూవ్డ్ ప్లాట్స్ & జనచైతన్య వెంచర్‌లో ఉన్న ప్లాట్స్ అ/కొ. సంప్ర॥ 9848986831. మీ మన్నెం లతీష్ గౌడ్. SJAA-331
- గుంటూరు నుంచి అమరావతి వెళ్ళే దారిలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రక్కన నివాసయోగ్యమైన స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కలవు. సంప్ర॥ 99591 27008. AJG-166885
- గుంటూరు సిటీ, గోర్లవారిపాలెం, అమరావతి రోడ్డు, లాం, పరిధిలోని గృహనిర్మాణానికి అనువుగల CRDA అప్రూవల్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. లోన్ సదుపాయం కలదు. సంప్ర : 99123 42199 AJB-1669
- ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ముఖద్వారమైన తాడికొండ ఊరు అనుకొని APCRDA అప్రూవల్‌తో స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కలవు. సంప్ర॥ 99591 27008. AJG-166886

FLAT FOR SALE

- 1800 sft-3BHK east facing flat-4th floor(5) sale for 68 lakhs-Near Inner ring Road to Sri Convention 65sy UDS (Serene Pride Apartment)-7093401314 AJH-01365

అద్దెకు

- నల్లపాడు రోడ్డు వెంకటేశ్వరస్వామి గుడిదగ్గర భవానీ ప్యారడైజ్‌లో డబుల్ బెడ్ రూమ్ ఫ్లాటు అద్దెకు ఇవ్వబడును. సంప్రదించవలసిన నెం : 9849851331. AJG-151730

బిజినెస్ ఆఫర్

- TRADING SECTOR లో పెట్టుబడి పెట్టండి. వారం వారం మంచి ఆదాయం పొందండి లేదా ట్రేడింగ్ నేర్చుకోండి. మంచి ఆదాయం సంపాదించుకోండి. ఫోన్ : 9398072799. SAAA-672

PLOT FOR SALE

- రాజధాని అమరావతి సమీపంలో తాడికొండ అడ్డరోడ్ దగ్గర CRDA అనుమతి కలిగిన కొత్త వెంచర్‌లో ప్లాట్స్ కలవు. సంప్ర॥ 99493 42563. LA-3110

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

నూతన జీవితంతోనే మోక్ష రాజ్యం

- గుంటూరు బిషప్ డాక్టర్ చిన్నాబత్తిని భాగ్యయ్య


దివ్య పూజాబలిలో మాట్లాడుతున్న బిషప్ చిన్నాబత్తిని భాగ్యయ్య

ఫిరంగిపురం, జనవరి 1: నూతన జీవితం వలనే మోక్షరాజ్యం వస్తుందని గుంటూరు బిషప్ డాక్టర్ చిన్నాబత్తిని భాగ్యయ్య అన్నారు. సోమవారం తెల్లవారుజావుున ఫిరంగిపురం బాల ఏసు చర్చిలో నూతన సంవత్సరం, మరియమాత, దివ్య మాతృత్వ మ హోత్సవ దివ్య పూజాబలిలో ఆయన మాట్లాడారు. నూతన ఏడాదిలో దేవు ని ఆశీస్సులు పొందాలంటే దేవుని ఆజ్ఞలను పాటించాలన్నారు. ప్రతి పని ని దేవుని నామంతో ప్రారంభించాల న్నారు. గడిచిన కాలంలో జరిగిన తప్పిదాలను పునరావృతం కాకుండా మంచి మార్పుతో జీవించాలని ఆయన కోరారు. మానవాళి రక్షణ కోసమే దేవుడు జీసెస్ రూపంలో భువి పైకి వచ్చారన్నారు. ప్రపంచ మానవాళి జనవరి 1వ తేదీన అత్యంత ఆనందోత్సాహాలతో చేసుకొనే పండుగ అన్నారు. దేవుని శాంతి, సమాధానం, ఆశీస్సులతో ప్రజలు జీవించాలని ఆయన ప్రార్థించారు. అనంతరం ఉదయం 10 గంటలకు వేళాంగిని మాత స్వర్ణ మందిరం వద్ద కూడా బాల ఏసు చర్చి ఫాదర్ పీ బాలస్వామి దివ్య పూజాబలి నిర్వహిం చారు. ఆయా పూజాది కార్యక్రమాల్లో గురువులు, కన్యా స్త్రీలు, స్వర్ణ మందిర పెద్దలు పీఎల్ మరియన్న, గోలి బాలజోజి, బాలశౌరి, వేళాంగిని రాజు, ఫ్రాన్సిస్ తదితర పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

జోరుగా కోడిపందేలు

తెనాలి రూరల్, జనవరి 1: మండలంలోని సోమసుందరపాలెం- తేలప్రోలు సమీపంలోని పొలాల్లో కోడిపందేలు జోరుగా సాగుతున్నాయి. నూతన సంవత్సర వేడుకల్లో ప్రజలందరూ సంతోషంగా ఉంటే పందెం రాయుళ్లకు మాత్రం కోడి పందేల పేరుతో రూ.లక్షల్లో చేతులు మారుతున్నాయి. కోడి పందేలు యథేచ్ఛగా వేలాది మంది ప్రజల సమక్షంలో నిర్వహిస్తున్నారు. ఓ అధికార పార్టీకి చెందిన మండల స్థాయి నేత కనుసన్నల్లో ఈ పందేలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. పంటపొలాలకు వెళ్లే రోడ్డుపై వందలాది బైకులు పార్క్ చేయడంతో ప్రయాణీకులకు ఇబ్బందిగా ఉందని మరి కొందరు ఆక్షేపిస్తున్నారు.

కోడి పందెం రాయుళ్ల అరెస్ట్... రూ.16,080 నగదు, 7 ద్విచక్రవాహనాల సీజ్

మండలంలోని సోమసుందరపాలెం- తేలప్రోలు సమీపంలోని పొలాల్లో కోడిపందేలు జోరుగా సాగుతున్నాయని అందిన సమాచారంతో దాడులు నిర్వహించామని రూరల్ ఎస్‌ఐ చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు చెప్పారు. సోమవారం సిబ్బందితో దాడులు నిర్వహించగా కోడి పందాలు వేస్తున్న పందెం రాయుళ్లు 15 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రెండు కోళ్లు, 7 ద్విచక్రవాహనాలు, సెల్‌ఫోన్లు, రూ.16,080 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కోడిపందేలు, పేకాట, ఇతర చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడుతూ ప్రజల దృష్టికి వస్తే ఫోన్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎస్‌ఐ-2 ప్రసన్నకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.


పందెం రాయుళ్లను, కోడిపుంజులను చూపుతున్న ఎస్‌ఐలు వెంకటేశ్వర్లు, ప్రసన్నకుమార్

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.85
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	114, 122, 133
చికెన్ విత్ స్కిన్	214.00
చికెన్ స్కిన్ లెస్	224.00


గుంటూరు మిర్చియార్డులో ధరలు ఇలా...

గుంటూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు సోమవారం 48,615 టిక్కీల మిర్చి విక్రయానికి రాగా అందులో 43,688 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు. యార్డు ఆవరణలో 30,917 టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	9000	21000
నెంబరు. 5	10000	18200
273	9000	16000
341	10000	22000
4884	--	--
సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	9000	23500
బ్యాడిగి	12000	23000
దేవనూరుడీలక్స్	12000	23000

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
తెల్లకాయలు	5000	13500
ఏసీ కామన్ వెరైటీ		
334	15000	21000
నెంబరు. 5	14000	14000
273	--	--
341	14000	16000
ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	16000	23500
బ్యాడిగి	12000	20000
దేవనూరుడీలక్స్	14000	14000
తెల్లకాయలు	5500	12000

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01056
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పిడుగురాళ్ళ	93909 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	99639 84109
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	91103 23914
ప్రత్తిపాడు	63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు, మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

భవిష్యత్తు తెలుగుదేశం పార్టీదే : కన్నా



కన్నా సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ బీసీ యువత, మైనారిటీలు

సత్తెనపల్లి, జనవరి 1: భవిష్యత్తు తెలుగుదేశం పార్టీదేనని నియోజక వర్గ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని 14వ వార్డులో వైసీపీకి చెందిన పలు వురు బీసీ, మైనారిటీ నాయకులు సోమవారం రాత్రి కన్నా సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చిమటా రామారావు, చిమటా కొండలు తలుపుల శివయ్య, గంపా చిన అచ్యుత రామయ్య దూదేకుల జానీ భాషా, చొప్పరపు శ్రీను, గంటా రాముమంగళపురి రామకృష్ణ, చిమటా నర్సన్న, సాగల అనీల్, చింతలపల్లి సాంబయ్య, మార్కాపురం శ్రీను, గడ్డం వెంకటేశ్వర్లు, మచ్చా చిరంజీవి, పెదాల మల్లయ్య, పవన్ తదితరులున్నారు.

టీడీపీలో చేరిన న్యాయవాదులు



మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న న్యాయవాదులు

అచ్చంపేట, జనవరి 1: అచ్చంపేట మండలానికి చెందిన న్యాయవాదులు నీలగిరి కోటయ్య, మేదర అనీల్, నందెపోగు బాబూరావు సోమవారం మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. గుంటూరులోని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు నందిగం ఆశీర్వాదం, బత్తుల శ్రీనివాసరావు, రేపూడి తోమాస్, షేక్ కాసుల, ఏసుపోగు నాగయ్య, తాడిబోయిన కిష్టమ్మ, పొన్నెకంటి శ్రీనివాసరావు, కొమ్మవరపు దిబ్బయ్య, నందెపోగు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మాట తప్పిన సీఎం జగన్ : జూలకంటి

రెంటచింతల, జనవరి 1 : ఎన్నికలకు ముందు ఒక్కసారి అవకాశమివ్వండి అంటూ వివిధ రకాల హామీలిచ్చి వాటిని తుంగలో తొక్కిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి విమర్శించారు. పశర్లపాడు గ్రామంలో దొండపాటి వెంకటేశ్వర్లు ఇంట జరిగిన వేడుకల్లో పాల్గొన్న అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 21 రోజుల నుంచి అంగన్‌వాడీలు, 13 రోజుల నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్నా సీఎం జగన్‌కు చీమకుట్టినట్లుగా లేదని ధ్వజమెత్తారు. వారు చేస్తున్న సమ్మె న్యాయబద్ధమైందని వారికి టీడీపీ తరపున పూర్తి సంఘీభావం తెలుపుతున్నట్లు ప్రకటించారు. వచ్చే సాధారణ ఎన్నికలకు నేతలు కార్యకర్తలు సమాయత్తం కావాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి,దొండపాటి వెంకటేశ్వర్లు, కావూరి నాగయ్య చౌదరి, బోడపాటి రామకృష్ణ, పుల్లయ్య, నీలం మల్లయ్య ఊదేనాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల రూరల్, జనవరి 1: పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద సోమవారం టీడీపీ మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి ఆధ్వర్యాన రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు గుండెబోయిన సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించాలి

● సమాఖ్య రాష్ట్ర అధికార ప్రతినిధి మారుతి

క్రోసూరు, జనవరి 1: రానున్న ఎన్నికల్లో బ్రాహ్మణులకు అన్ని రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలని రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధికార ప్రతినిధి కోనంకి మారుతి డిమాండ్ చేశారు. జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సమాఖ్య నాయకులతో కలసి ఆయన ఆవిష్కరించారు. అన్ని రాజకీయ పార్టీలు ప్రతి ఎన్నికల్లోను బ్రాహ్మణులను ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటం లేదన్నారు. ప్రతి ఉమ్మడి జిల్లాకు కనీసం రెండు అసెంబ్లీ స్థానాలు బ్రాహ్మణులకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కో-ఆర్డినేటర్ వేదాన్తం వెంకట హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



పిడుగురాళ్లలో నూతన సంవత్సర వేడుకల్లో మాట్లాడుతున్న యరపతినేని శ్రీనివాసరావు



బాషా వద్దకు వెళ్లి పుష్పగుచ్ఛం అందుకుంటున్న యరపతినేని

పిడుగురాళ్ల, జనవరి 1: పిడుగురాళ్లలో గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలు కాకతీయ కల్యాణ మండపంలో సోమవారం జరిగాయి. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి సుమారుగా 10వేల మందికి పైగా హాజరయ్యారు. వేదికపై తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు గుత్తికొండ గ్రామం నుంచి వచ్చిన టీడీపీకి చెందిన దివ్యాంగుడైన షేక్ బాషా జనసందోహంలో ఉండి రాలేకపోవడాన్ని గుర్తించిన యరపతినేని వేదిక మీద నుంచి దిగి బాషా వద్దకు వచ్చి ఆయన తెచ్చిన పుష్పగుచ్ఛం, నూతన సంవత్సర శుభాకాంక్షలను అందుకున్నారు. కార్యక్రమంలో గుంటుపల్లి నాగేశ్వరరావు, డాక్టర్ కర్నాటి వరలక్ష్మి, పాండురంగ శ్రీను, గండికోట వెంకటేశ్వర్లు, బెల్లంకొండ బద్రి, జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, కొమ్మినేని రామచంద్రరావు, వడ్డవల్లి సర్వేశ్వరావు, కనిగిరి శ్రీను, దియ్య శ్రీనివాసరావు, దియ్య రామక్రిష్ణ, దియ్య సాంబశివరావు, వడ్డవల్లి కోటేశ్వరరావు, వడ్డవల్లి సాంబశివరావు, జొన్నలగడ్డ శ్రీను, అంబటి హనుమంతురావు, లెక్కల వెంకటేశ్వర్లు, బొల్లా శ్రీను, నల్లపాటి నేహ్రూ తదితరులు పాల్గొన్నారు.



సత్తెనపల్లి ప్రజా వేదికలో న్యూఇయర్ కేక్ కట్ చేస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, జనవరి 1: పట్టణంలోని రఘురామ్‌నగర్‌లో టీడీపీ ప్రజా వేదికలో సోమవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ పార్టీ నాయ కులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కన్నాకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎలినేడి రామస్వామి, పార్టీ నేతలు కటకం రామ కృష్ణ, ఆళ్ళ అమరేశ్వరరావు, బత్తుల నాగేశ్వరరావు, పల్లపాటి పెద్దిరాజు, నాదెండ్ల సత్యనారాయణ, చౌట శ్రీనివాసరావు, కోమటినేని శ్రీనివాసరావు, రావిపాటి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

యర్రం ఆధ్వర్యంలో..



మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి తన గృహంలో అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేస్తున్న దృశ్యం

సత్తెనపల్లి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి గృహంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను వైసీపీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్‌ను యర్రం కట్ చేసి పంపిణీ చేశారు. కార్యకర్తలు, అభిమానులు యర్రంకు శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్టియన్ పేటలోగల తెలుగు బాప్టిస్టు టౌన్ చర్చిలో యర్రం వెంకటేశ్వర రెడ్డి పాల్గొని కేకును కట్ చేశారు.

● పట్టణంలోని కోడెల కార్యాలయంలో సోమవారం సాయంత్రం పార్టీనాయకులు కార్యకర్తలు నూతన సంవత్సర వేడుకలను టీడీపీ నేత డాక్టర్ కోడెల శివరాం ఆధ్వర్యంలో నిర్వహించారు. కేకును శివరాం కట్ చేసి పార్టీ నేతలకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు.

మాచర్ల, జనవరి 1: పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు కోలాహలంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి నుంచే పలు రాజకీయ పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు తమ నేతల కార్యాలయాలు, గృహాల వద్దకు చేరుకున్నారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పార్టీ కార్యకర్తలు, నేతల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.



మాచర్ల నూతన సంవత్సర వేడుకల్లో టీడీపీ నేతలు బ్రహ్మారెడ్డి తదితరులు

● పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యాన నూతన సంవత్సర వేడుకలు జరిపారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానుల కోలాహలం మధ్య కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల మధుబాబు, తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, మేకల దాసు, జనసేన నేతలు నక్షత్రపు ప్రసాద్, పులి హరి తదితరులు పాల్గొన్నారు.

అమరావతి, జనవరి 1: మండలపరిధిలోని లింగాపురం గ్రామంలోని జనసేన కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కొమ్మాల పాటి శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్‌చేసి అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు వాకా అఖిల్, పి.ఎరుకలయ్య, బిల్లారి సురేష్, గౌరి, సత్యనారాయణ తదితరులతో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



అమరావతి జనసేన కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న కొమ్మాలపాటి శ్రీధర్

నకరికల్లు, జనవరి 1 : నూతనసంవత్సర వేడుకల్లో భాగంగా నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు నాగోతు శౌరయ్య కేక్‌ను కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. టీడీపీ నేతలు నాదెండ్ల సత్యనారాయణ, అట్లూరి పుల్లమ్మ, సంగుల అప్పారావు, కొనికినేని వెంకటప్పయ్య, తిరుమలశెట్టి వెంకటరావు, పకీర్ అహమ్మద్ తదితరులు ఉన్నారు.



నకరికల్లులో కేక్ కట్ చేస్తున్న టీడీపీ సీనియర్ నాయకుడు నాగోతు శౌరయ్య

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రః 99854 11225 | 99854 01330
99854 01690 | 99854 77867

ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలి



సత్తెనపల్లి తాలూకా సెంటర్లో మోకాళ్లపై నిల్చొని నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు

సత్తెనపల్లి, జనవరి 1: సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలపై ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలని అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నేతలు అన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు తాలూకా సెంటర్లో చేస్తున్న రిలే దీక్ష సోమవారానికి 21 రోజుకు చేరుకుంది. 21 రోజులుగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారానికి దృష్టి సారించకపోవటం దుర్మార్గం అన్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

క్రోసూరు, జనవరి 1: అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఈ నెల 3వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని క్రోసూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయలక్ష్మి, శివపార్వతి హెచ్చరించారు. అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె సోమవారం 21వ రోజుకు చేరింది. నిరసన శిబిరం వద్ద అంగన్‌వాడీలు కోలాటం వేస్తూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. సుమారు రెండు వందల మంది సమ్మెలో పాల్గొన్నారు.

కార్మికుల సమ్మెతో ఎక్కడి చెత్త అక్కడే..





పట్టణంలోని పలు వీధుల్లో పేరుకు పోయిన చెత్త

సత్తెనపల్లి, జనవరి 1: మునిసిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులు, మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సత్తెనపల్లిశాఖ ఆధ్వర్యంలో ఏడు రోజులుగా ఆందోళన చేస్తుండటంతో పట్టణంలోని పలు వీధుల్లో చెత్తాచెదారం పేరుకు పోయింది. 130మంది కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులు సమ్మెలోకి వెళ్ళటంతో 24మంది రెగ్యులర్ కార్మికులతోనే మునిసిపల్ అధికారులు పారిశుధ్య పనులు చేయిస్తున్నారు. దీనివల్ల పారిశుధ్య సమస్యలు నెలకొన్నాయి. పారిశుధ్యం మెరుగుదలకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆంధ్రజ్యోతి కాలెండర్ల పంపిణీ



రెడ్డిగూడెంలో సంగం డెయిరీ పాలసేకరణ కేంద్రంలో విక్రయదారులకు ఆంధ్రజ్యోతి కాలెండర్లను పంపిణీ చేస్తున్న అధ్యక్షుడు నల్లమోతుల శ్రీనివాసరావు

రాజుపాలెం, జనవరి 1: మండలంలోని రెడ్డిగూడెంలో ఉన్న సంగం డెయిరీ పాల సేకరణ కేంద్రానికి పాలు విక్రయిస్తున్న వారికి డెయిరీ అధ్యక్షుడు నల్లమోతుల శ్రీనివాసరావు (వాసు) సోమవారం ఆంధ్రజ్యోతి క్యాలెండర్లను ఉచితంగా పంపిణీ చేశారు. పాలు పోస్తున్న 200మందికి ఈ క్యాలెండర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పల్లపాటి పెద్దిరాజు, నేతలు షేక్ అల్లాబక్షు, ఇస్మాయిల్ తదితరులున్నారు.

పేదలకు నిత్యావసరాలు అందజేత

మాచర్ల రూరల్, జనవరి 1: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పట్టణంలోని లెప్రసీ కాలనీలో సోమవారం రోటరీక్లబ్, లవ్ అండ్ లాఫ్ వాకింగ్ సభ్యులు సంయుక్తంగా పేదలకు నిత్యావసరాలను అందజేశారు. రూ.25 వేల విలువైన బియ్యం, పప్పు దినుసులు అందించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు చిన్ని సత్యనారాయణ, సెక్రటరీ పఠాన్ నాగూర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మద్యం స్వాధీనం

గురజాలటౌన్, జనవరి 1: దాచేపల్లి పొందుగుల చెక్‌పోస్టు వద్ద రెండు రోజుల క్రితం ఎస్‌ఈబీ అధికారులు తెలంగాణ మద్యం స్వాధీనం చేసుకున్నారు. కాగా ఈ విషయం ఆలస్యంగా సోమవారం వెలుగులోకి వచ్చింది. తెలంగాణ వైపు నుంచి ద్విచక్ర వాహనంపై రెండు కేసుల మద్యం బాటిళ్లతో వస్తున్న మాచర్ల పట్టణానికి చెందిన పేరయ్య, రేవంత్‌లను దాచేపల్లి పొందుగుల చెక్‌పోస్టు వద్ద ఎస్‌ఈబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి 36 బాటిళ్లను స్వాధీనం చేసుకొని ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశారు. కాగా ఆదివారం రాత్రి కూడా ఇదే చెక్‌పోస్టు వద్ద కారులో తరలిస్తున్న 36 తెలంగాణ మద్యం బాటిళ్లను ఎస్‌ఈబీ అధికారులు స్వాధీనం చేసుకొని ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో ఎస్‌ఈబీ ఎస్ఐ జయరావు, సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడిపై దాడి

సత్తెనపల్లి, జనవరి 1: పట్టణంలోని మునిసిపల్ కార్యాలయ సమీపంలో బీ కృష్ణ ప్రసాదు అనే యువకుడిపై అదే ప్రాంతానికి చెందిన నలుగురు యువకులు రాళ్లతో దాడి చేసి గాయపరిచిన ఘటన సోమవారం రాత్రి జరిగింది. కృష్ణ ప్రసాదు ఆ ప్రాంతంలో బైక్‌పై వస్తుండగా ఆ ప్రాంతంలో ఉన్న యువకులు నలుగురు బైక్ వద్దకు వచ్చి అతడిపై రాళ్ళతో దాడి చేసి సెల్‌ఫోన్ అపహరించుకు వెళ్లారని ప్రసాదు ఫిర్యాదు చేసినట్టు పట్టణ పోలీసులు తెలిపారు. కృష్ణ ప్రసాదును పోలీసులు చికిత్స నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



పట్టణంలో నూతన సంవత్సరం సందర్భంగా ధనుర్మాసంలో భాగంగా రైల్వే స్టేషన్ రోడ్డులో గల వెంకటేశ్వర స్వామిని సోమవారం వెన్నతో అలంకరించారు. అధికసంఖ్యలో భక్తులు స్వామి వారిని సందర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. (సత్తెనపల్లి)

విద్యార్థి హర్షవర్ధన్‌రెడ్డి అదృశ్యం



కళ్లం హర్షవర్ధన్‌రెడ్డి

రెంటచింతల, జనవరి 1: రెంటచింతలలోని అమ్మమ్మ తాతయ్య వద్ద ఉంటూ ఓ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న కళ్లం హర్షవర్ధన్ గత నెల 28 నుంచి కనిపించకపోవడంతో ఆ బాలుడి తాత వెన్నుపూస శ్రీనివాసరెడ్డి సోమవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ శామ్యూల్ రాజీవ్‌కుమార్ చెప్పారు. ప్రత్తిపాడు మండలం పాతమల్లాయపాలెంలో ఉన్న తల్లిదండ్రుల వద్దకు వెళ్తున్నట్లు చెప్పి ఇంతవరకు ఇంటికి చేరలేదన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ చెప్పారు.

కెనరా బ్యాంక్ केनरा बैंक Canara Bank Together We Can
కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీ
ఆంధ్రజ్యోతి ABN

EVENT SPONCERED BY
ప్రపంచ ప్రఖ్యాత "కిస్నా" డైమండ్ జ్యూయలరీకి ఆథరైజ్డ్ డీలర్స్
శారదాంబ జ్యూయలర్స్
ప్రొ॥ నాగసరపు సుబ్బరాయగుప్త
మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్, నరసరావుపేట
మెయిన్ రోడ్, నరసరావుపేట. ఫోన్ : 08647 - 222119

ముగ్గుల పోటీ జరిగే కేంద్రం :
యస్.యస్.యన్. కళాశాల ప్రాంగణం
పల్నాడు రోడ్. నరసరావుపేట

తేది మరియు సమయం :
ది. 07-01-2024 ఆదివారం ఉదయం
9-00 గంటలకు ముగ్గుల పోటీ ప్రారంభమగును.

నిబంధనలు :
❖ మహిళలు మాత్రమే పాల్గొనాలి.
❖ చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి.
❖ ముగ్గు రంగులు వగైరా పోటీదారులే తెచ్చుకోవాలి.
❖ ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం 90 నిమిషాలు

గుంటూరు, నరసరావుపేట, బాపట్ల, తెనాలి కేంద్రాలలో జరుగు ముగ్గుల పోటీలో పాల్గొనదలచిన మహిళలు 99854 03281, 99854 11219 నెంబర్లకు ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోగలరు.

మొదటి బహుమతి రూ.6000/-
రెండో బహుమతి రూ.4000/-
మూడో బహుమతి రూ.3000/-

కెనరా బ్యాంక్ Canara Bank Together We Can
సంతోషాల వసంతం, మీ ముంగిట
కెనరా గృహ ఋణం 8.40%
కెనరా వాహన ఋణం 8.70%
ప్రాసెసింగ్ మరియు డాక్యుమెంటేషన్ ఛార్జీలు మాఫీ
www.canarabank.com 1800 1030

గుంటూరు, పల్నాడు , బాపట్ల జిల్లాలలో ముగ్గులపోటీ జరుగు కేంద్రాలు తేది మరియు సమయం వివరములు

గుంటూరు	నరసరావుపేట	బాపట్ల :	తెనాలి :
ఎన్‌టిఆర్ స్టేడియం బృందావన్ గార్డెన్స్ గుంటూరు ది. 07-01-2024 ఆదివారం ఉదయం 9-00 గంటలకు	యస్.యస్.యన్. కళాశాల ప్రాంగణం పల్నాడు రోడ్. నరసరావుపేట ది. 07-01-2024 ఆదివారం ఉదయం 9-00 గంటలకు	బాపట్ల మున్సిపల్ హైస్కూల్ వెనుక రోడ్డు ఫైర్ స్టేషన్ నుండి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే రోడ్డు, బాపట్ల ది. 06-01-2024 శనివారం ఉదయం 9-00 గంటలకు	తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రం, టి.బి. రోడ్డు, కొత్తపేట, తెనాలి ది. 07-01-2024 ఆదివారం ఉదయం 9-00 గంటలకు

Powered By
AIMS INSTITUTES Peenya, Bangalore
PROGRAMMES OFFERED
MBA, MBA In France, PGDM, BBA, BBA (Aviation)
BCOM, MCOM, MFA (Financial Analysis), DIPLOMA Swiss Professional Diplomas in Hospitality (Culinary / Food & Beverage / Rooms service)
BCA, MCA, BHM
MSW, PUC (PCMB/PCMC/CEBA)
AIMS Institutes: 1st Cross, 1st Stage, Peenya, Bangalore
AIMS Admissions Centre +91 81500 01994
www.theaims.ac.in/apply admission@theaims.ac.in

Real Partner
SWARGASEEMA SUKETANA
DTCP APPROVED
KONDURG @SHADNAGAR (HYDERABAD)
TS RERA P014000006315
DTCP & RERA APPROVED PLOTS
Ph: 9849012500
CALL US FOR FREE SITE VISIT

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర|| 99854 11226, 99854 11220
99852 07026

కోలాహలంగా నూతన సంవత్సరం వేడుకలు

● నేతల గృహాల్లో పార్టీ శ్రేణుల సందడి

నరసరావుపేట, జనవరి 1 : పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం కోలాహలంగా జరిగాయి. వివిధ పార్టీల నాయకుల గృహాల్లో, కార్యాలయాల్లో కొత్త సంవత్సరం సందడి నెలకుంది. ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు, శాసన సభ్యుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తెలుగుదేశం నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబు, మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి, టీడీపీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, డాక్టర్ కడియాల లలిత్ సాగర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము, వైసీపీ బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ సయ్యద్ జిలానీ నూతన సంవత్సరం భారీ కేక్‌లను కట్ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు, పార్టీ శ్రేణులకు, అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఆలయాల్లో జరిగిన పూజల్లో పాల్గొన్నారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.


కేక్ కట్ చేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ అరవిందబాబు


జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు


కేక్ కట్ చేస్తున్న నల్లపాటి రామచంద్ర ప్రసాద్

● ప్రకాష్ నగర్‌లోని వైసీపీ కార్యాలయంలో శాసన సభ్యుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నూతన సంవత్సర కేక్‌లను కట్ చేశారు. ఆర్డీవో శేషిరెడ్డి తహసీల్దార్ రమణా నాయక్, మునిసిపల్ అధికారులు, పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులు, మునిసిపల్ మాజీ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎన్‌జీవో కాలనీలోని ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీ లావు కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఎంపీకి శుభాకాంక్షలు తెలియజేశారు.


ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలను సత్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

● మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పుడా చైర్మన్ మిట్టపల్లి రమేష్‌బాబు, మాజీ శాసనసభ్యుడు మక్కెన మల్లిఖార్జునరావు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మునిసిపల్ మజీ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో వేడుకల్లో పాల్గొని కాసు కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

● జనసేన పార్టీ కార్యాలయంలో నూతన సవంత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సయ్యద్ జిలానీ కేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు, పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర యాదవ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ...

వినుకొండ టౌన్, జనవరి 1: రాష్ట్ర యాదవ సంఘాల జేఏసీ చైర్మన్ మద్దుల వెంకటకోటయ్య యాదవ్ తన కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానుల మధ్య భారీ కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటకోటయ్య మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గ అభివృద్ధికి పార్టీల కతీతంగా అందరూ కృషి చేయాలన్నారు. పట్టణంలో ట్రాఫిక్ విపరీతంగా పెరిగిందని, వినుకొండకు బైపాస్ వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయవాది మీసాల శ్రీనివాసరావుయాదవ్, ఈపూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్ పొట్టిపాటి శ్రీనివాసరావుయాదవ్, గంగుల కోటియాదవ్, గోరంట్ల వెంకటసుధాకర్‌యాదవ్, ఎ.నారాయణ, జడ్డా లక్ష్మీనారాయణ, రాజబాబు, షేక్ సద్దాం, గోరంట్ల చినలింగయ్య పాల్గొన్నారు.


నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న మద్దుల వెంకటకోటయ్యాయాదవ్

కొనసాగిన అంగన్‌వాడీల నిరసనలు

నరసరావుపేట టౌన్, జనవరి 1: నిరవధిక సమ్మెలో భాగంగా 21వ రోజు పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో గాంధీ పార్కు వద్ద ఆందోళనలో భాగంగా అంగన్‌వాడీలు కబడ్డీ ఆడి, మోకాళ్ళ మీద కూర్చొని దండాలు పెడుతూ నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో శ్రామిక మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ డీ శివకుమారి, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి, కేపీ మెటిల్డాదేవి, ఏఐటీయూసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి హెల్డాఫ్లారెన్స్, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.


వినుకొండలో ముగ్గులు వేసి నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

● వినుకొండటౌన్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పట్టణంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు తన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దీక్షాశిబిరంలో రంగురంగు ముగ్గులు వేసి నిరసన తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేశారు. నూతన సంవత్సరంలోనైనా అంగన్‌వాడీ సమస్యలను పట్టించుకొని డిమాండ్‌లను నెరవేర్చాలని ఆకాంక్షించారు. గత 21 రోజులుగా అంగన్‌వాడీ సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడంతో అంగన్‌వాడీలు, ప్రతిపక్షాలు, ప్రజలందరూ ప్రభుత్వ తీరుకు నిరసనగా కార్యక్రమాలు చేపడుతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదని విమర్శించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీల జిల్లా కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి, సీఐటీయూ జిల్లా కోశాధికారి ప్రసన్న కుమారి, సెక్టారు నాయకులు మున్ని, ఉమాశంకరి, బీబులు, నాగజ్యోతి, కృష్ణ కుమారి, పద్మ, శారమ్మ, శారదా, శ్రీదేవి, తిరుమలదేవి పాల్గొన్నారు.

● చిలకలూరిపేట: పట్టణంలోని శాఖా గ్రంథాలయం వద్ద అంగన్‌వాడీలు చేస్తున్న దీక్షా కార్యక్రమం సోమవారం 21వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా అంగన్ వాడీలు నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. సీఐటీయూ మండల కన్వీనర్ పేరుబోయిన వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ సంఘం అధ్యక్షులు జీ సావిత్రి మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలపై స్పందించకుండా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతున్నదని విమర్శించారు. తక్షణమే అంగన్ వాడీల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు ఎం విల్సన్, సొతులూరి బాబు, బీ కోటానాయక్ పాల్గొన్నారు.




నరసరావుపేటలోని గాంధీపార్కు వద్ద కబడ్డీ ఆడి, మోకాళ్ళపై దండాలు పెడుతూ నిరసన తెలియజేస్తున్న అంగన్‌వాడీలు, చిలకలూరిపేటలో నిరసన తెలుపుతున్న అంగన్ వాడీలు

ఓటమి భయంతో వైసీపీ హత్యాయత్నాలు

● పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ, జనవరి 1: ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వైసీపీ వర్గీయులతో కవ్వింపు చర్యలకు పాల్పడుతూ గ్రామాల్లో ఘర్షణలు చేయిస్తున్నారని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. బొల్లాపల్లి మండలం పలుకూరులో గత రాత్రి వైసీపీ వర్గీయులు మారణాయుధాలతో టీడీపీ, జనసేన వర్గీయులపై దాడిచేసి గాయపరిచారు. తీవ్రంగా గాయపడి వినుకొండ పట్టణంలోని ఓ ప్రైవేటువైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులను సోమవారం జీవీ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతోనే ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో రాజకీయ చిచ్చుపెట్టి గొడవలు సృష్టిస్తున్నారని అన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఓటమి భయంతో ఇటువంటి కవ్వింపు చర్యలకు పాల్పడి ఘర్షణ వాతావరణం సృష్టించడం ఎమ్మెల్యే అసమర్థతకు నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే అరాచకాలకు, అన్యాయాలకు, దుర్మార్గాలకు, దోపిడీకి విసిగిపోయిన నియోజకవర్గ ప్రజలు టీడీపీ, జనసేనలను ఆశ్రయిస్తుంటే ఓర్వలేక ఎమ్మెల్యే ఇంతటి అఘాయిత్యాలకు పాల్పడి గ్రామాల్లో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని జీవీ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ గూండాలు చేసిన అరాచకాలపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.


బాధితులను పరామర్శిస్తున్న జీవీ ఆంజనేయులు

అందరూ సుఖ సంతోషాలతో జీవించాలి: నాగోతు

నకరికల్లు, జనవరి 1: ప్రజలందరూ ఈ కొత్త సంవత్సరంలో సుఖ సంతోషాలతో జీవించాలని సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు నాగోతు శౌరయ్య ఆకాంక్షించారు. సోమవారం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేక్‌ను కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. వేడుకల్లో టీడీపీ మండల అధ్యక్షుడు నాదెండ్ల సత్యనారాయణ, అట్లూరి పుల్లమ్మ, సంగుల అప్పారావు, కొనికేనేని వెంకట అప్పయ్య, తిరుమలశెట్టి వెంకటరావు, పకీర్ అహమ్మద్, కరాలపాటి వలి, కంకణంపాటి వీరయ్య, జినుగు వెంగళరెడ్డి, కందుల లక్ష్మారెడ్డి, రుసుం కోటయ్య, మాలపాటి మహంకాళిరావు, కిష్టంశెట్టి చిన్న, జెట్టి కటాక్షం, రోశయ్య, రామయ్య, తాడువాయి వెంకటేశ్వర్లు, దూదేకుల హుస్సేన్‌బీ, దారా మునలయ్య, పాలడుగు శ్రీను, గాలి వెంకటరావు, మేదరమెట్ల గిరిరావు, కనుమూరి డానియేలు, బీసీ నేత వెంకటేశ్వర్లు, ఆనంద్, జాను తదితరులు ఉన్నారు.


నూతన సంవత్సర కేక్‌ను కట్ చేస్తున్న నాగోతు శౌరయ్య

జిల్లాలో నేటి నుంచి పశువులకు టీకాలు: కలెక్టర్

నరసరావుపేట రూరల్, జనవరి 1: పల్నాడు జిల్లాలోని అన్ని గ్రామాల్లో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నేటినుంచి పశువులకు గాలికుంటువ్యాధి టీకాలను అందజేయటం జరుగుతుందని పల్నాడు జిల్లాలోని పాడి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ శివశంకర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం గాలి కుంటువ్యాధి టీకాలను జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆవిష్కరించారు. ఈ నెల 2వ తేదీన మంగళవారం నుంచి గాలికుంటు వ్యాధి టీకాలు అందించడం జరుగుతుందన్నారు.

కోటప్పకొండలో ప్రత్యేక పూజలు

కోటప్పకొండ (నరసరావుపేట రూరల్), జనవరి 1: కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా స్వామి వారికి పసుపు, కుంకుమ, విబూది, గంధం, చక్కెర, పాలు, పెరుగు, నెయ్యి, పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలు చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా త్రికోటేశ్వరస్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా కోటప్పకొండకు తరలివచ్చారు.


తన నివాసం వద్ద కార్యకర్తలు ఏర్పాటుచేసిన కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

ఈ ఏడాది అన్ని విజయాలు మనవే

● నూతన సంవత్సర వేడుకల్లో మాజీ మంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట అర్బన్, జనవరి 1: నవ్యాంధ్ర చరిత్రలో 2024 నూతన సంవత్సరం నవశకానికి నాంది కాబోతుందని, రానున్న రోజుల్లో అన్ని విజయాలు మనల్నే వరించబోతున్నాయని మాజీ మంత్రి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సోమవారం ప్రత్తిపాటి నివాసం వద్ద నూతన సంవత్సర సంబరాలు భారీ ఎత్తున నిర్వహించారు.


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

● చిలకలూరిపేట: కృష్ణా, గుంటూరు జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్, శాసన మండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ గృహం వద్ద వైభవంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. సోమవారం రాత్రి మర్రి రాజశేఖర్ గృహం వద్దకు నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, ఆరా ఫౌండేషన్ చైర్మన్ ఆరా మస్తాన్ తదితరులు వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చిలకలూరిపేట వైసీపీ ఇన్‌చార్జ్‌గా నియమితులైన మల్లెల రాజేష్ నాయుడు రాజశేఖర్ గృహం వద్దకు వచ్చి పూలమాలలు, బొకేతో ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భారీ గజమాలలతో ఆయనను సత్కరించారు.

● శ్రీశైలం కాకతీయ కమ్మ సత్రం అధ్యక్షుడు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్, టీడీపీ నాయకుడు తేళ్ళ సుబ్బారావు నివాసం వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి.


జీవీ ఆంజనేయులుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న టీడీపీ నాయకులు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

వినుకొండ, జనవరి 1: తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. జనసేన, టీడీపీ పొత్తులో భాగంగా నూతన సంవత్సరంలో ఎన్నికలకు వెళ్లనున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చి పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకు శుభాకాంక్షలు తెలిపారు. అభిమానుల మధ్య జీవీ ఆంజనేయులు కేక్‌ను కట్‌చేసి న్యూఇయర్ వేడుకలను జరుపుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కంటే జీవీ ఆంజనేయులు నివాసానికి కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొనడటంతో ఆ ప్రాంతంలోని వీధులన్నీ సందడిగా మారాయి. స్థానిక స్థానిక వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో నూతనసంవత్సర వేడుకలు జరుపుకున్నారు. అభిమానులు, కార్యకర్తలు, నాయకుల సమక్షంలో బొల్లా కేక్‌ను కట్‌చేసి పంపిణీ చేశారు.

● మక్కెన ఏర్పాటుచేసిన నూతన సంవత్సర వేడుకల్లో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో ముఖ్యమంత్రితో పాటు వైసీపీ పార్టీ నాయకుల ఫొటోలు లేకపోగా కేవలం తన ఫొటోతో కార్యకర్తలు శుభాకాంక్షలు తెలపటంపై సర్వత్రా చర్చనీయాంశమైంది. వైసీపీలో తన మనుగడ కొనసాగించలేని మక్కెన ఇండిపెండెంటా లేక కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలి

●ఎస్ఎస్ఏ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

నరసరావుపేట టౌన్, జనవరి 1: సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని సమగ్ర శిక్షా కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. నిరవధి సమ్మెలో భాగంగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు సోమవారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో ముఖ్యమంత్రికి పోస్టుకార్డులు రాసి నిరసన తెలిజేశారు. ఎస్ఎస్ఏ ఉద్యోగుల ఆందోళనకు యుటీఎఫ్ నాయకులు సంఘీభావం తెలిజేశారు.

గుర్తు తెలియని మహిళ మృతి

నరసరావుపేట లీగల్, జనవరి 1: సుమారు 50 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని మహిళ చికిత్స పొందుతూ సోమవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో మృతిచెందినట్టు రెండవ పట్టణ పోలీసులు తెలిపారు. గత ఏడాది నవంబరు 25న బరంపేటలోని వినాయకుని గుడి వద్ద గుర్తు తెలియని మహిళ స్పృహ తప్పి పడి ఉందని, స్థానికులు గమనించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా వారు సదరు మహిళను చికిత్స నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారన్నారు. చికిత్స పొందుతూ సోమవారం సదరు మహిళ మృతి చెందినట్టు వారు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు నరసరావుపేట ప్రాంతీయ ప్రభుత్వ వైద్యశాలలో గాని, 2వ పట్టణ పోలీసు స్టేషన్‌లో గాని సంప్రదించాలన్నారు.

గాదె నాగకోటిరెడ్డికి డాక్టరేట్

నరసరావుపేట రూరల్, జనవరి 1: స్థానిక కాసు బ్రహ్మానందరెడ్డి డిగ్రీ కళాశాలలో భౌతికశాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న గాదె నాగకోటిరెడ్డికి అచార్య నాగార్జున విశ్వ విద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేశారు. వర్శిటీ ప్రొఫెసర్ ఎస్.వీరయ్య, ప్రొఫెసర్ జి.నాగరాజు, పర్యవేక్షనలో ది ఇన్‌ఫ్లూయర్స్ ఆఫ్ సిల్వర్ అండ్ గోల్డ్ అయాన్స్ ది డై ఎలక్ట్రిక్ డిస్పర్షన్ డైపోలార్ రిలాక్షేషన్‌డైనమిక్స్ ఆఫ్ సెలీనియమ్ ఫాస్పేట్ గ్లాస్ సిరామిక్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనకు గాను గాదె నాగకోటిరెడ్డికి పీహెచ్‌డీ లభించింది. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి రాజశేఖర్ ఈ డాక్టరేట్‌ను అందజేశారు.

గీతాంజలిలో నూతన సంవత్సర వేడుకలు

వినుకొండటౌన్, జనవరి 1: పట్టణంలోని గీతాంజలి రెసిడెన్షియల్ క్యాంపస్‌లో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు గీతాంజలి విద్యాసంస్థల డైరెక్టర్ ఎండ్లూరి శేషగిరిరావు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.కృష్ణవేణి, వై.ఎల్.కిషోర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేత కుమారుడికి పలువురి నివాళి

నాదెండ్ల, జనవరి 1: మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామ టీడీపీ అధ్యక్షుడు పూనాటి రంగారావు పెద్ద కుమారుడు వేణు ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఆయన భౌతికకాయాన్ని టీడీపీ నాయకులు సదాశివరావు, సత్యనారాయణ, మదన్, సాయిబాబ, నాగపూర్ణయ్యలు సందర్శించి నివాళులర్పించారు.

